విలేఖరులు
కావలెను
రాష్ట్ర వ్యాప్తముగా అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు, నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు, మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాధాన్యత కలదు)
పూర్తి వివరములకు: 6281086394 సంప్రదించగలరు
ఎడిటర్ చల్లా శ్రీకాంత్

రాయల్ జర్నలిజం
RNI : APBIL/2023/86665
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 192 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | బుధవారం 7 ఆగష్టు 2024 | పేజీలు : 8 | వెల :రూ 2-00

GUNTUR | VOL-01 | ISSUE - 192 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 7 WEDNESDAY AUGUST 2024 | PAGES : 8 | Rs :2-00

# ఏపీలో యూట్యూబ్ అకాడమీ..!

## గ్లోబల్ సీఈవోతో చంద్రబాబు చర్చలు..!

అమరావతి: ఏపీలో తాజాగా అధికారంలోకి వచ్చిన కూటమి సర్కార్ అమరావతి రాజధానిలో ప్రతిష్టాత్మక సంస్థలకు ఆహ్వానాలు పలుకుతోంది. ఇందులో భాగంగా ఇవాళ సీఎం చంద్రబాబు గూగుల్ కు చెందిన వీడియో ప్లాట్ ఫామ్ యూట్యూబ్ తన అకాడమీ పెట్టేందుకు ప్రతిపాదనలు ఆహ్వానించారు.ఇవాళ యూట్యూబ్ గ్లోబల్ సీఈవోతో ఆన్ లైన్ ద్వారా చంద్రబాబు ఈ మేరకు చర్చలు జరిపారు. వీటిలో సానుకూల స్పందన వ్యక్తమైనట్లు చంద్రబాబు ట్వీట్ చేశారు.అమరావతి రాజధానిలో మీడియా సిటీ కూడా నిర్మించేందుకు గతంలోనే టీడీపీ ప్రభుత్వం మాస్టర్ ప్లాన్ లో ప్రతిపాదనలు ఇచ్చింది. ఇందులోనే ఇప్పుడు యూట్యూబ్ అకాడమీని ఇక్కడ ఏర్పాటు చేసేందుకు వీలుగా ఇవాళ సీఎం చంద్రబాబు.. యూట్యూబ్ గ్లోబల్ సీఈవో నీల్ మోహన్ తో చర్చలు జరిపారు. ఈ చర్చల్లో గూగుల్ ఏపీఏసీ హెడ్ సంజయ్ గుప్తా కూడా పాల్గొన్నారు. ఈ ముగ్గురు జరిపిన చర్చల్లో అమరావతిలో యూట్యూబ్ అకాడమీ ఏర్పాటుకు సూత్రప్రాయంగా అంగీకారం వచ్చినట్లు తెలుస్తోంది.ఆంధ్రప్రదేశ్‌లో యూట్యూబ్ అకాడమీ ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబునాయుడు యూట్యూబ్ కు ఈ చర్చల్లో ఆహ్వానం పలికారు. లోకల్ పార్టనర్లతో కలిసి



యూట్యూబ్ అకాడెమీ ఏర్పాటు చేయాలని వారిని చంద్రబాబు ఆహ్వానించారు. కంటెంట్, స్కిల్ డెలవప్‌మెంట్, ఏఐ, సర్టిఫికేషన్ ప్రోగ్రామ్స్ వంటి వాటిపై ప్రత్యేకంగా అకాడెమీలో పరిశోధనలు చేయనున్నారు. వీటి ద్వారా రాష్ట్రంలో విద్యార్థులకు, ఉద్యోగార్థులకు ప్రయోజనం ఉంటుందని ప్రభుత్వం భావిస్తోంది. దీనిపై తదుపరి దశ చర్చల్లో క్లారిటీ రానుంది.

# కష్టాల్లో ఉన్న ఏపీని కేంద్రమే ఆదుకోవాలి.. లోక్‌సభలో తెదేపా ఎంపీ శ్రీకృష్ణదేవరాయులు

దిల్లీ: ఆర్థిక కష్టాల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం చేయూత ఇచ్చి ఆదుకోవాలని తెదేపా పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయులు కోరారు. రాష్ట్ర ఆర్థిక దుస్థితిని తెలియజేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే శ్వేతపత్రం విడుదల చేసిందని..ఈ ప్రతులను లోక్‌సభ, రాజ్యసభ సభ్యులందరికీ అందజేస్తామని చెప్పారు. మంగళవారం ఆయన లోక్‌సభలో మాట్లాడారు. ఏపీ ఆర్థిక కష్టాలతో కొట్టుమిట్టాడుతోందని.. ఆ కష్టాల నుంచి కేంద్రమే గట్టెక్కించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. రైతులు, చేనేత కార్మికులను మరింతగా ఆదుకోవాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. దేశంలో ఆక్వా ఎగుమతులు 70శాతం ఏపీ నుంచే జరుగుతున్నాయన్న ఆయన.. పీఎం మత్స్య సంపద యోజన కింద ఆక్వా రైతులను ప్రోత్సహించాలని కోరారు.ఆర్థిక బిల్లుపై చర్చ సందర్భంగా ఎంపీ శ్రీకృష్ణదేవరాయులు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని లోక్‌సభ దృష్టికి తీసుకెళ్లారు. "ఇతర సభ్యులు చెప్పినట్లు ఏపీకి ప్రత్యేక నిధులు ఏమీ ఇవ్వడం లేదు. పూర్వోదయ పథకానికి కేంద్ర బడ్జెట్‌లో రూ.62వేల కోట్లు కేటాయించారు. కోస్తా ప్రాంతంలో పెద్ద రాష్ట్రం గనక ఏపీకి ఎక్కువ నిధులు వస్తాయి. ఏపీ ఖర్చులు రూ.1.64లక్షల కోట్లు.. రెవెన్యూ రూ.1.45లక్షల కోట్లు. ఈ ఏడాదిలో రూ.19వేల కోట్ల లోటు స్పష్టంగా ఉంది. రాష్ట్ర అప్పు 2019లో రూ.3.75లక్షల కోట్లు కాగా.. 2024కి రూ.9.74లక్షల కోట్లకు పెరిగింది. గత



ఐదేళ్లలో వృద్ధిరేటు గణనీయంగా తగ్గిపోయింది. ఏపీలో వృద్ధిరేటు 13.5 నుంచి 10.5శాతానికి పడిపోయింది. వ్యవసాయ వృద్ధిరేటు 16నుంచి 10శాతానికి తగ్గిపోయింది.ఐదేళ్లలో రాష్ట్రం అన్ని రంగాల్లో వెనకబడింది.. వృద్ధిరేటు దిగజారింది. రాష్ట్ర ద్రవ్యోల్బణం 4.5శాతం నుంచి 6శాతాన్ని మించింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా కేంద్రం ఏపీపై ప్రత్యేక దృష్టిపెట్టాలి. రెవెన్యూ లోటు, అప్పుల భారం నుంచి బయటపడేందుకు చేయూత ఇవ్వాలి. దీర్ఘకాలిక క్యాపిటల్ గెయిన్స్‌పై పన్ను విషయంలో పునరాలోచన చేయాలి. ఆరోగ్య, బీమా పాలసీలపై 18శాతం జీఎస్టీని పూర్తిగా తొలగించాలి. టెక్స్‌టైల్ రంగాన్ని ఆదుకొనేందుకు పత్తి దిగుమతులపై సుంకాలు తగ్గించాలి. ఆర్థిక రంగం నుంచి గతంలో చెల్లించాల్సిన పన్నుల విధానాన్ని ఎత్తివేయాలి" అని కోరారు.

# కాకినాడ పోర్టు మార్గంలో అన్ని లారీలు చెక్ చేయండి

## మంత్రి మనోహర్ ఆదేశం



అమరావతి: కాకినాడ పోర్టు కేంద్రంగా రేషన్ బియ్యం అక్రమాలకు చెక్‌పెట్టడంపై ఏపీ ప్రభుత్వం దృష్టి సారించింది. ఎనిమిది విభాగాల పర్యవేక్షణలో చెక్ పోస్ట్‌ను ఏర్పాటు చేసింది. కాకినాడ యాంకరేజ్ పోర్టు నుంచి ముంబయి రోడ్డులో చెక్ పోస్టును ఏర్పాటు చేయగా.. నిన్న ఒక్కరోజే ఆరు లారీల్లో బియ్యాన్ని తరలి స్తున్నట్లు గుర్తించారు. దీంతో కాకినాడ పోర్టు పీఎస్ వద్ద మరో చెక్ పోస్ట్ ఏర్పాటు చేయాలని మంత్రి నాదెండ్ల మనోహర్ అధికా రులను ఆదేశించారు. కాకినాడ పోర్టు మార్గంలో అన్ని లారీలూ తనిఖీ చేయాలని సూచించారు.ఇటీవల కాకినాడ పోర్టును పరిశీలిం చిన ఆయన.. అక్కడ బియ్యం అక్రమాలు జరుగుతున్నట్లు గుర్తిం చారు. రేషన్ మాఫియాకు కాకినాడ అడ్డాగా మారిందని ఆయన వ్యాఖ్యానిం చిన విషయం తెలిసిందే. కాకినాడ పోర్టు నుంచి ఇతర దేశాలకు రేషన్ సరుకులు వెళ్తున్నాయని మనోహర్ ఆందోళన వ్యక్తం చేశారు.

# జగన్‌కు 980మందితో భద్రత అవసరమా?

అమరావతి: మాజీ సీఎం జగన్‌కు సరిపడా భద్రత కల్పిస్తున్నామని ఏపీ హోంమంత్రి అనిత అన్నారు. ఒక మాజీ సీఎంకు 980మందితో భద్రత అవసరమా? అని ప్రశ్నించారు.ప్రతిపక్ష హోదా, భద్రతపై రాజకీయ లబ్ధికోసమే జగన్ హైకోర్టులో పిటిషన్ వేశారన్నారు. తెదేపా కార్యాలయంలో మంగళవారం ఆమె ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. తనకు వచ్చిన వినతుల్లో గత ప్రభుత్వ హయాంలో జరిగిన భూదోపిడీ, దాడులు, అక్రమాలపైనే పెద్ద సంఖ్యలో ఫిర్యాదులు ఉన్నట్లు తెలిపారు. జగన్ బాధితులు.. పులివెందుల నుంచి ప్రజా దర్బార్‌కు వస్తున్నారని ఈ సందర్భంగా అనిత వెల్లడించారు.తనకు భద్రతను పునరుద్ధరించాలని కోరుతూ జగన్ హైకోర్టును ఆశ్రయించడంపై



విలేకర్లు అడిగిన ప్రశ్నకు అనిత స్పందించారు. "980 మంది అంటే ఒక చిన్న గ్రామంలో ఓటర్ల సంఖ్యంత. ఒక గ్రామ పంచాయతీ అంత సెక్యూరిటీ ఆయన అడుగుతున్నారు. మాజీ సీఎంగా ఆయనకు ఇవ్వాల్సిన భద్రతను ప్రభుత్వం కొనసాగిస్తోంది. సీఎంగా ఉన్నప్పుడు ఉన్నంత భద్రత ఇవ్వాలని అడుగుతున్నారు. అంత భద్రత ఎలా ఇస్తాం? భద్రత గురించి కోర్టులో పిటిషన్ వేసుకోండి.. కానీ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేయడం తప్పు. కోడికత్తి దాడి జరిగిందని ఐదేళ్ల తర్వాత జగన్‌కు గుర్తొచ్చిందా? సీఎంగా ఉన్నప్పుడు ఆ కేసును ఎందుకు పరిష్కరించుకోలేకపోయారు? ఎన్నిసార్లు కోర్టు విచారణకు పిలిచినా.. ఏదో వంకతో హాజరు కాలేదు.. దీన్నిబట్టే ఆయనదంతా డ్రామా అని అర్థమవుతోంది. ప్రతిపక్ష హోదా కావాలంటే పది శాతం అసెంబ్లీలో సీట్లు ఉండాలనే విషయం జగన్‌కి తెలియదా?" అని నిలదీశారు.

# టీచర్లు మరుగుదొడ్ల ఫొటోలు అప్‌లోడ్ చేయాల్సిన పని లేదు

అమరావతి: ఇకపై ఉదయాన్నే పాఠశాలలో మరుగుదొడ్ల ఫొటోలు తీసి అప్‌లోడ్ చేయాల్సిన పని ఉపాధ్యాయులకు లేదని ఏపీ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఈ విధానాన్ని ఆపేశామని.. యాప్ నుంచి ఆ ఆప్షన్‌ను కూడా తొలగించామని చెప్పారు. ఈమేరకు ఎక్స్(ట్విటర్)లో మంత్రి పోస్ట్ చేశారు. ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను పిల్లలకు అందించాలని లోకేశ్ సూచించారు. క్రమశిక్షణ, ఉన్నత విలువలతో విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు. టీచర్ల సమస్యలన్నింటినీ ప్రాధాన్యతాక్రమంలో పరిష్కరించే బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు.



**హసీనాను స్వస్థలానికి తీసుకొస్తాం..**

మరోవైపు సౌదీ అరేబియాలో చిక్కుకున్న మదనపల్లె ప్రాంత మహిళ షేక్ హసీనాబీను రాష్ట్రానికి తీసుకొస్తామని మంత్రి లోకేశ్ హామీ ఇచ్చారు. ఆమెను స్వస్థలానికి చేర్చే బాధ్యత తీసుకుంటామని పేర్కొన్నారు. తాను పడుతున్న బాధలను తెలుపుతూ ఎక్స్‌లో హసీనా పోస్ట్ చేసిన వీడియోపై మంత్రి స్పందించారు.

# ఆగస్టు 15న 100 అన్న క్యాంటీన్లు ప్రారంభం: మంత్రి నారాయణ

అమరావతి: ఆగస్టు 15వ తేదీన రాష్ట్రంలో 100 అన్న క్యాంటీన్లు ప్రారంభించనున్నట్లు పురపాలక శాఖ మంత్రి నారాయణ వెల్లడించారు. 33 మున్సిపాలిటీల్లో 100 క్యాంటీన్లు ఏర్పాటు చేస్తున్న ట్లు తెలిపారు.రాబోయే వారం రోజులు అన్న క్యాంటీన్లపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కమిషనర్లకు సూచి ంచారు. క్యాంటీన్ భవనాల్లో కిచెన్ ఏర్పాటు చేసే టీమ్‌తో సమన్వయం చేసుకోవాలని అధికా రులను ఆదేశి ంచారు. రాష్ట్రంలోని మున్సిపల్ కమిషనర్లతో మంత్రి నారాయణ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మున్సిపల్ శాఖ ప్రత్యేక ప్రధాన




కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్, డైరెక్టర్ హరి నారాయణన్, ఉన్నతాధికారులు వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు. అన్న క్యాంటీన్ల ఏర్పాటు, డ్రైన్‌లలో పూడిక తొలగింపుపై కమిషనర్లకు సూచనలు చేశారు. వివిధ ప్రాంతాల్లో క్యాంటీన్ భవనాల నిర్మాణం జరుగుతున్న తీరును పరిశీలించారు. డ్రైన్‌లలో పూడికతీత పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.

# రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు ఫిజీ అత్యున్నత పౌర పురస్కారం



దిల్లీ: ఫిజీ దేశ అత్యున్నత పౌర పురస్కారమైన 'కంపానియన్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ఫిజీ'ని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అందుకున్నారు. ఆ దేశ అధ్యక్షుడు రతు విలియమ్ మైవలిలీ కటోనివేర్ ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు.ప్రస్తుతం ఫిజీ దేశ పర్యటనలో ఉన్న ఆమె ఈ అవార్డుని అందుకున్నట్లు రాష్ట్రపతి కార్యాలయం అధికారిక ఎక్స్‌లో పేర్కొంది.ఫిజీ పార్లమెంటును ఉద్దేశించి ముర్ము మాట్లాడుతూ.. ఫిజీని బలమైన. సంపన్నమైన దేశంగా మార్చేందుకు భారత్ అండగా నిలుస్తుందన్నారు. దీంతో రెండు దేశాల ప్రజలకు మంచి జరుగుతుందన్నారు. దాదాపు 10 ఏళ్ల క్రితం ఫిజీ పార్లమెంటులో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడిన మాటలను గుర్తుచేశారు. ద్వీపదేశమైన ఫిజీలో భారతదేశ రాష్ట్రపతి పర్యటించడం ఇదే తొలిసారి.అంతకుముందు గత ఏడాది ఫిబ్రవరిలో ప్రారంభించిన భారతీయ సోలరైజేషన్ ఆఫ్ హెడ్స్ ఆఫ్ స్టేట్ రెసిడెన్స్ ప్రాజెక్టు పురోగతిని ముర్ము పరిశీలించారని రాష్ట్రపతి కార్యాలయం వెల్లడించింది. ముర్ము ఫిజీ పర్యటన అనంతరం న్యూజిల్యాండ్, తిమోర్- లెస్టేలలో పర్యటించనున్నారు.

# జగన్ ఐదేళ్ల కాలంలో కాల్వల్లో పూడికలు కూడా తీయలేదు : మంత్రి నిమ్మల



అమరావతి: రాష్ట్రంలో అన్ని ప్రాజెక్టులు నిండుతున్నాయని ఏపీ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ఎన్నడూ లేనంతగా అన్ని ప్రాజెక్టుల్లో పూర్తి స్థాయి నీటి మట్టాలు ఉన్నాయని తెలిపారు.అమరావతిలో నిర్వహించిన మీడియా సమా వేశంలో మంత్రి మాట్లాడారు. "రాయలసీమకు సాగు, తాగు నీరు అందిస్తున్నాం. ముందుగా రిజర్వాయర్లు, చెరువులు, కుంటలు నింపుతున్నాం. జగన్ ఐదేళ్ల కాలంలో కాల్వల్లో పూడికలు కూడా తీయలేదు.కాల్వలకు మరమ్మతులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించాం. జగన్ ప్రభుత్వంలో ఇరిగేషన్ శాఖ అధికారులకు పనిలేకుండా పోయింది" అని విమర్శించారు. ఈస్ట్, వెస్ట్ కెనాల్ ఎస్ఈ ప్రసాద్‌బాబుపై మంత్రి అసహనం వ్యక్తం చేశారు. నీటి విడుదలలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎస్ఈ బదిలీకి మంత్రి ఆదేశించారు.

# బంగ్లా పరిస్థితులను నిశితంగా గమనిస్తున్నాం : జైశంకర్



దిల్లీ: బంగ్లాదేశ్‌లో నెలకొన్న సంక్షోభ పరిస్థితులను భారత్ నిశితంగా పరిశీలిస్తోందని విదేశాంగశాఖ మంత్రి ఎస్ జైశంకర్ పేర్కొన్నారు. బంగ్లాదేశ్‌లో మైనార్టీలపై దాడులు జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్న ఆయన..అక్కడున్న భారతీయ విద్యార్థులు జులైలోనే స్వదేశానికి వచ్చేశారని చెప్పారు. ఢాకాలోని అధికారులతో ఎప్పటికప్పుడు సంప్రదించి వివరాలు తెలుసుకుంటున్నామని అన్నారు. బంగ్లా రాజకీయ పరిస్థితులు, భారత ప్రభుత్వ వైఖరికి సంబంధించి జైశంకర్ రాజ్యసభలో ఓ ప్రకటన చేశారు."భారత్-బంగ్లాదేశ్‌ల మధ్య దశాబ్దాలుగా సత్సంబంధాలు ఉన్నాయి. జనవరిలో ఎన్నికలు జరిగినప్పటినుంచి బంగ్లా రాజకీయాల్లో ఉద్రిక్తతలు, విభజనవాదం నెలకొన్నాయి. చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని ఆ దేశానికి సూచించాం. అక్కడి రాజకీయ పార్టీలకు ఇదే విషయం చెప్పాం. బంగ్లాదేశ్‌లోని ఆయా చోట్ల మైనారిటీ వర్గాల ఆలయాలు, వ్యాపార కేంద్రాలపైనా దాడులు జరగడం ఆందోళనకరం. రాజీనామా అనంతరం భారత్‌కు వచ్చేందుకు అనుమతి కోరుతూ షేక్ హసీనా విజ్ఞప్తి చేశారు. ఫ్లైట్ క్లియరెన్స్ కోసం బంగ్లాదేశ్ అధికారుల నుంచి అభ్యర్థన వచ్చింది. సోమవారం సాయంత్రం దిల్లీకి చేరుకున్నారు. బంగ్లాదేశ్‌లో 19 వేల మంది భారతీయులు ఉన్నారు. వారిలో తొమ్మిది వేల మంది విద్యార్థులే. ఇప్పటికే పెద్దమొత్తంలో విద్యార్థులు జులైలోనే భారత్‌కు తిరిగి వచ్చేశారు. దౌత్యవేత్తల ద్వారా అక్కడున్న భారతీయులతో టచ్‌లో ఉన్నాం. మైనారిటీల పరిస్థితులను గమనిస్తున్నాం. భారత దౌత్య కార్యాలయాలకు అవసరమైన భద్రత కల్పించాలి" అని కేంద్ర మంత్రి జైశంకర్ పేర్కొన్నారు.

# జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ నియంత్రణ లోపం ??

## - విచ్చలవిడిగా త్రిపుల్ రైడింగ్ తో స్వైరవిహారం చేస్తున్న మైనర్లు!!

## - అభివృద్ధి చేసిన రోడ్లన్నీ పార్కింగ్ కే పరిమితం ??



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) ఆగస్టు 06 : సాక్షాత్తు జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ సమస్య పెత్రేగిపోతుందంటే అవుననే చెబుతున్నారు పట్టణ ప్రజలు. ప్రతినిత్యం పట్టణ ప్రధాన రోడ్లన్నీ మైనర్ రైడర్లతో కిక్కిరిసిపోతున్నాయి. వీరి విన్యాసాలకి వృద్ధులు మరియు మహిళలు రోడ్లపైకి రావాలంటేనే బెంబేలెత్తిపోయే పరిస్థితి నెలకొంది. గతంలో చిన్న, సన్న రోడ్లతో ట్రాఫిక్ సమస్యలతో ఎన్నో ఇక్కట్లుపడుతున్నరనే ఉద్దేశంతో అభివృద్ధిలో భాగంగా రోడ్లను విస్తరింపజేస్తే... ఆ రోడ్ల పై మైనర్ రైడర్లు స్వరవిహారం చేస్తూ ప్రజలకు దడ పుట్టిస్తున్నారు. పట్టణంలోని పలు స్కూళ్ళు, ఇంటర్మీడిఎట్ కళాశాల్లో చదువుకుంటున్న పలువురు విద్యార్ధులు ఎదేచ్ఛగా తమ తల్లిదండ్రుల వద్ద ద్విచక్ర వాహనాలు తీసుకొని అధిక వేగం మరయు సైలెన్సర్ ధ్వనితో ఊరు హోరెత్తిస్తుంటే వీరిని కట్టడి చేసే అధికారులే కరువయ్యారు. జిల్లా ఏర్పడిన తరువాత ఏర్పాటు చేసిన ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది సైతం ఈ మైనర్ రైడర్ల ఆట కట్టించడంలో పూర్తిగా విఫలం అవుతున్నారనే చెప్పాలి. ముఖ్యంగా స్థానిక సూర్యలంక రోడ్డులోగల శ్రీ చైతన్య కళాశాల విద్యార్ధులు సాయంత్రం కళాశాల ముగించి విడిచే సమయంలో రోడ్లన్నీ ఎంతో కిక్కిరిసిపోయి ఒకవైపు సైకిళ్ళు మరో వైపు మైనర్ రైడర్ల హోరుతో సదరు రోడ్లన్నీ విధ్యార్ధులతో నిండిపోతున్నాయి. వీరి విన్యాసాలు చూస్తే పట్టణప్రజలకు ముచ్చెమటలు పడుతున్నాయి. వీరి విచ్చలవిడితనానికి కారకులు వారి తల్లిదండ్రులా? లేకపోతే మైనర్లు కళాశాలకు ద్విచక్ర వాహనాలను అనుమతిస్తున్న కళాశాల యాజమాన్యానిదా లేక వీరు ఇంత విచ్చలవిడిగా రోడ్లపై చెక్కర్లు కొడుతున్నప్పటికీ పట్టిపత్తనట్లు వ్యవహరిస్తున్న పొలిసు అధికారులదా అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వీరి అతివేగం కారణంగా రోడ్డుప్రమాదాలు సంభవించి జరగరాని నష్టం జరిగితే కారకులు ఎవరు? ఇదేవిధంగా పట్టణంలోని అనేక కళాశాలల్లో ఇదే తంతు నడుస్తుంది. అంతేకాకుండా కళాశాలలు విడిచే సమయాల్లో పోకిరిగాళ్ళు కళాశాల విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తూ ఎంతో ఇబ్బందికరంగా మారుతున్నారని గతంలో అనేకసార్లు ఫిర్యాదు అందించినప్పటికీ, ఆ కొన్ని రోజులు మాత్రం పోలిస్ సిబ్బందిని ఆ ప్రాంతాల్లో నియమిస్తారు. మరలా తిరిగి మూడు రోజుల్లో కథ



షరా మామూలే.. జిల్లా కేంద్రమైన బాపట్ల లో ఈ ట్రాఫిక్ నిబంధనలను కట్టుదిట్టం చేసి సమస్యలను దూరం చేయాలని ప్రజలు వేడుకుంటున్నారు.



# ఇసుక కొరతతో ఇక్కట్లు పడుతున్న ప్రజానీకం



రాయల్ జర్నలిజం ( పర్చూరు ) ఆగస్టు 06 : పర్చూరులో ఐదు రోజుల నుంచి ఇసుకకు కొరత ఏర్పడిందని మంగళవారం గృహ నిర్మాణదారులు తెలిపారు. ఇసుక నిల్వ కేంద్రం వద్దకు వెళ్ళగా అక్కడ సరఫరా చేసే సిబ్బంది ఎవరూ లేరని స్థానికులు చెప్పారు. ఈ సమస్యను లోకల్ ఆప్ ప్రతినిధి మండల తహశీల్దార్ బ్రహ్మయ్య దృష్టికి తీసుకువెళ్లగా ఇసుక నిల్వలు పూర్తిగా అయిపోయినందున ఇసుక కొరత ఏర్పడిందని అన్నారు. త్వరలో ఇసుక నిల్వలను తెప్పించి ప్రజలకు అందుబాటులో ఉంచుతామన్నారు.

# మేదరమెట్లలో 108 వైద్య శిబిరం



రాయల్ జర్నలిజం ( కొరిసపాడు ) ఆగస్టు 06 : మేదరమెట్లలోని గ్రామ సచివాలయం-3 నందు మంగళవారం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో 108 వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ నిఖిల పాల్గొని ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రజలకు షుగర్, బీపీ, కీళ్ల వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. వైద్య శిబిరంలో సుమారు 50 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు డాక్టర్ నిఖిల తెలియజేశారు.

# నింగికెగసిన ప్రజా విప్లవ యోధుడు కామ్రేడ్ గద్దర్



రాయల్ జర్నలిజం ( పొన్నూరు ) ఆగస్టు 06 : నింగికెగసిన ప్రజా విప్లవ యోధుడు కామ్రేడ్ గద్దర్ అని పొన్నూరు ప్రజానాట్యమండలి అధ్యక్షుడు ఆరేటి రామారావు అన్నారు. మంగళవారం సిపిఐ పార్టీ కార్యాలయంలో గద్దర్ ప్రధమ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. పాటల ద్వారా ప్రజలను చైతన్యపరిచి హక్కులు సాధించేందుకు తనదైన శైలిలో ప్రత్యేక ముద్ర వేసుకున్న గద్దర్ అమర జీవుడని కొనియాడారు. కార్యక్రమంలో ప్రజానాట్యమండలి సభ్యులు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిది



రాయల్ జర్నలిజం ( కర్లపాలెం ) ఆగస్టు 06 : యం. వి. రాజుపాలెం గ్రామంలో మంగళవారం రమ్య ఫ్యాన్సీ స్టోర్ వారి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ, మాజీ ఎమ్మెల్యే చీరాల గోవర్ధన్ రెడ్డి తో కలిసి మొక్కలు నాటారు. అంతరం ఎమ్మెల్యే వేగేసిన మాట్లాడుతూ ముందుగా నిర్వాహకులను అభినందించారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని మొక్కల నాటటంతో పాటు వాటిని సంరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

# చీరాలకు విచ్చేయనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) ఆగస్టు 06 : జాతీయ చేనేత దినోత్సవాన్ని చేనేతల మధ్య నిర్వహించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చీరాలకు రానున్నారని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళిశాఖ మంత్రివర్యులు ఎస్.సవిత తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు పర్యటన ఖరారు కావడంతో మంత్రి హుటాహుటినా మంగళవారం చీరాలకు చేరుకున్నారు. మంత్రితో పాటు జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, ఎస్పీ తుషార్ డూడి, జిల్లా సంయుక్త కలెక్టర్ బి సుబ్బారావు కలిసి చీరాలలోని జాండ్రపేట గ్రామం, వేటపాలెం మండలం చేనేత పురి ప్రాంతాలను పరిశీలించారు. సెయింట్ ఆన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో హెలిప్యాడ్ ఏర్పాటును పరిశీలించారు. చీరాల మండలం జాండ్రపేట గ్రామం బట్ట వీరన్న అండ్ బీరక నాగయ్య ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర ముఖ్యమంత్రి బహిరంగ సభ ఏర్పాటుకు వేదిక ఖరారు కావడంతో ఆ పాఠశాల ప్రాంతాలను పరిశీలించారు. తొలుత చేనేత పార్కు కొరకు కేటాయించిన 20 ఎకరాల స్థలం క్లస్టర్ ప్రాంతాలను పరిశీలించారు. జాతీయ చేనేత దినోత్సవం చేనేతల మధ్య జరుపుకుంటారని మంత్రి సవిత చెప్పారు. మధ్యాహ్నం మూడు గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి చీరాలకు వస్తారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం చేనేతలకు పెద్దపీట వేసినట్లు చెప్పారు. బీమా పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని చేనేతలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ రాష్ట్ర చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కె సునీత, రాష్ట్ర కమిషనర్ జి రేఖారాణి, చీరాల, బాపట్ల శాసనసభ్యులు ఎం మాల కొండయ్య, వేగేశన నరేంద్ర వర్మ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాల వారోత్సవాలపై అవగాహన



రాయల్ జర్నలిజం ( పొన్నూరు ) ఆగస్టు 06 : మండల పరిధిలో మంగళవారం తల్లిపాల వారోత్సవాల పై అవగాహన ర్యాలీ ప్రదర్శనలను అంగన్వాడి కార్యకర్తలు నిర్వహించారు. కొండమూది , పొన్నూరు పట్టణం, గాయం వారి పాలెం గ్రామంలో అవగాహన ర్యాలీలు నిర్వహించారు. సూపర్వైజర్లు శ్యామల, పద్మావతి, సంపూర్ణ పాల్గొని తల్లిపాల వారోత్సవాల ప్రాధాన్యతను ప్రజలకు వివరించారు. అంగన్వాడి కేంద్రాల పరిధిలోని తల్లులు, చిన్నారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'మీరు ఇక్కడ కూర్చుంటే తెలుస్తుంది'.. న్యాయవాదులపై సీజేఐ తీవ్ర అసహనం



దిల్లీ: సుప్రీంకోర్టులో పలువురు న్యాయవాదుల తీరుపై భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.ప్రతిఒక్కరూ తమ కేసు ముందుగా విచారణ చేపట్టాలని కోరుతున్నారు గానీ.. న్యాయమూర్తుల మీద ఉన్న ఒత్తిడిని ఎవరూ పట్టించుకునే పరిస్థితుల్లో లేరన్నారు. అసలేం జరిగిందంటే.మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందే వర్గానికి చెందిన ఎమ్మెల్యేలపై అనర్హత వేసేందుకు స్పీకర్ నిరాకరించడాన్ని సవాల్ చేస్తూ శివసేన (యూబీటీ) సుప్రీంకోర్టు లో పిటిషన్ దాఖలు చేసింది. అయితే, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో దీనిపై ముందస్తు విచారణ చేపట్టాలని కౌన్సిల్ ధర్మాసనానికి అభ్యర్థించింది. అయితే, దీనికి సంబంధించిన పత్రాలు అందించేందుకు సమయం కావాలని ప్రతివాదులు కోరడంతో వచ్చే వారానికి వాయిదా వేసింది. దీంతో పిటిషనర్ తరపు న్యాయబృందం అభ్యంతరం వ్యక్తంచేసింది.

# ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనను జయప్రదం చేయాలి



రాయల్ జర్నలిజం ( చీరాల ) ఆగస్టు 06 : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనను జయప్రదం చేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. చీరాల మండలం జాండ్రపేట గ్రామం బట్ట వీరన్న అండ్ బీరక నాగయ్య ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర ముఖ్యమంత్రి బహిరంగ సభ ఏర్పాటు చేయనుండగా జిల్లా అధికారులతో అత్యవసర సమావేశం మంగళవారం ఆ పాఠశాలలోనే నిర్వహించారు. తదుపరి పాఠశాల ఎదురుగా ఉన్న చేనేత కార్మికుల గృహాలను ఏపి సమాచార పౌర సంబంధాల శాఖ రాష్ట్ర సంచాలకులు హిమాన్షు శుక్లా, జిల్లా కలెక్టర్ వెంకట మురళి కలిసి సందర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సందర్శించే చేనేత కార్మికుల జీవన స్థితిగతులు, ఆర్థిక పరిస్థితులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను అధికారులు శరవేగంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పటిష్టమైన భద్రత చర్యలు తీసుకోవాలన్నారు. హెలిప్యాడ్ వద్ద భద్రతకు ఎలాంటి విఘాతం కలగకుండా చూడాలన్నారు. చీరాలలో చేనేత కార్మికులు అధికంగా ఉన్నందున ఈ ప్రాంతంలోనే జాతీయ చేనేత దినోత్సవం అధికారికంగా ప్రభుత్వం నిర్వహిస్తున్నదన్నారు. బాపట్ల జిల్లాకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తొలిసారిగా రావడం సంతోషదాయకమన్నారు. కార్యక్రమాన్ని జయప్రదం చేయడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. చెట్లను నరకడం, స్తంభాలను తొలగించడం వంటివి చేయరాదని స్పష్టం చేశారు. పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పాఠశాలలో విద్యార్థులకు ఎలాంటి సమస్య లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. సీఎం సభ ప్రాంగణంలోకి జాండ్రపేట వాసులకు మాత్రమే అనుమతి ఉంటుందని, ఇతర ప్రాంతాలలోని వారిని అనుమతించేది లేదని ఆయన స్పష్టం చేశారు. సభా ప్రాంగణం వద్ద పారిశుద్ధ్య చేపట్టాలని, ముఖ్యంగా త్రాగునీటి సమస్య లేకుండా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. సభ ప్రాంగణంలో చేనేతలతో మాట్లాడతారని ఆయన తెలిపారు. సమావేశంలో ఏపీ రాష్ట్ర చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కె సునీత, రాష్ట్ర కమిషనర్ జి రేఖారాణి, ఎస్పీ తుషార్ డూడి, జిల్లా సంయుక్త కలెక్టర్ బి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో సిపిఆర్ అవగాహణ కార్యక్రమం



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) ఆగస్టు 06 : స్థానిక బాపట్ల మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ పి.ఎస్. నారాయణ బట్టు ఆధ్వర్యంలో" సి పి ఆర్" అవేర్నెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్, పల్నాడు డిస్ట్రిక్ట్, నరసరావుపేటకు చెందిన పి. వెంకటేశ్వరరావు కార్డియాకరెస్టు అయినప్పుడు “సి పి ఆర్” ని ఎలా అప్లై చేయాలో అధ్యాపకులకు విద్యార్థులకు వివరించారు. అనుకోకుండా ఎవరైనా కార్డియాక్ అరెస్ట్ కి గురైనప్పుడు ప్రథమ చికిత్సగా సిపిఆర్ని చేసి ప్రాణాలను కాపాడవచ్చని ఉదాహరణలతో కూలంకషంగా వివరించారు. ఈ కార్యక్రమం బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ వారి సహకారంతో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో బాపట్ల మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ జి. శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపల్ ఐ.హరిత, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థినిలు పాల్గొన్నారు. జాతీయ సేవా విభాగం అధికారులు కే కృష్ణకుమారి మరియు జి కళ్యాణి సమన్వయకర్తలుగా వ్యవహరించారు.

# విద్యాభివృద్ధికి వంకా సేవలు చిరస్మరణీయం



రాయల్ జర్నలిజం ( పెదకూరపాడు ) ఆగస్టు 06 : 75 త్యాళ్ళూరు హైస్కూల్ నిర్మాణానికి స్థలం దానం చేసిన దాత వంకా జగన్నాథ రావు వర్ధంతిని మంగళవారం నిర్వహించి నివాళులు అర్పించారు. విద్యాభివృద్ధికి ఆయన చేసిన సేవలను వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో వారి కుమారుడు డాక్టర్ బాల నరసింహ రావు ఇతర కుటుంబ సభ్యులు, హెచ్. ఎం ఎ. శ్రీనివాస రెడ్డి, పిసి చైర్మెన్ జీ. శ్రీనివాసరెడ్డి, కె. నరసిహ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓపెన్ స్కూల్ అడ్మిషన్ల ప్రక్రియను వేగవంతం చేయాలి

## అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారి శివ ప్రకాష్ రెడ్డి



రాయల్ జర్నలిజం రాయచోటి ఆగస్టు 6 : ఓపెన్ స్కూల్ అడ్మిషన్ల ప్రక్రియను వేగవంతం చేయాలని అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారి శివప్రకాష్ రెడ్డి పిలుపునిచ్చారు.మంగళవారం రాయచోటి పట్టణంలోని డైట్ స్కూల్ హాల్లో అన్నమయ్య జిల్లా ఓపెన్ స్కూల్ ఏఐ కోఆర్డినేటర్ల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ఓపెన్ స్కూల్ పరీక్షల ద్వారా 14 సంవత్సరాలు వారు చదవగలిగిన,వ్రాయగలిగిన,పదవ తరగతి ఫెయిల్ అయిన,చదువు మధ్యలో మానేసిన వారికి ఓపెన్ స్కూల్ ద్వారా పదవ తరగతి చదువుకునే అవకాశం ఉందన్నారు.అలాగే ఇంటర్ చదువుకోవాలనుకున్న వారు 15 సంవత్సరాలు నిండిన,ఇంటర్ ఫెయిల్ అయిన మధ్యలో చదువు మానేసిన వారు ఓపెన్ స్కూల్ ద్వారా ఇంటర్మీడియట్ చదువుకునే అవకాశం ఉందన్నారు.ఓపెన్ స్కూల్ అనేది సరళమైన సార్వత్రిక విద్యా విధానం ద్వారా మహిళలు వృత్తి విద్యా కోర్సుల్లో పూర్తి కోర్సుల్లో ఉండేవారు రాజకీయ నాయకులు పలు రంగాలలో పనిచేసే వారు,వివిధ సంఘాలలో పనిచేసే వారు, సామాజికంగా ఆర్థికంగా వెలుగు బడిన వారికి ఈ ఓపెన్ స్కూల్ పరీక్షలు అనేవి ఒక గొప్ప సదవకాశం అని ఆయన అన్నారు.అనంతరం ఓపెన్ స్కూల్స్ రాష్ట్ర పరిశీలకుల అక్బర్ అలీ మాట్లాడుతూ ఓపెన్ స్కూల్ చదివేవారికి సెలవు దినాల్లో తరగతులు ఉంటాయని,ప్రభుత్వమే సరళమైన భాషలో స్వీయ బోధన కోసం తయారుచేసిన పుస్తకాలు అందజేయబడతాయన్నారు.అలాగే మహిళలు ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీలు,దివ్యాంగులతో పాటు మాజీ సైనిక ఉద్యోగులకు అడ్మిషన్ ఫీజులో రాయితీ ఉంటుందన్నారు.అభ్యాసకులు ఓపెన్ స్కూల్లో ప్రవేశం పొందినప్పటి నుండి ఐదు సంవత్సరాల లోపు తొమ్మిది పర్యాయాలు పరీక్షలకు హాజరయ్యే సౌలభ్యం ఉందన్నారు.అనంతరం అన్నమయ్య జిల్లా ఓపెన్ స్కూల్ కో ఆర్డినేటర్ కొండూరు శ్రీనివాసరాజు మాట్లాడుతూ ఓపెన్ స్కూల్లో ప్రవేశం పొందాలనుకునే అభ్యర్థులకు రిజిస్ట్రేషన్ ఫీజు రూ.200 లతో పాటు అడ్మిషన్ ఫీజు జనరల్ కేటగిరి అభ్యర్థులకు రూ.1400 లు,మహిళలు ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీలు, మాజీ సైనిక ఉద్యోగులకు రూ.900 ఉంటుందన్నారు.అలాగే అడ్మిషన్ ఫీజు రాయితీ పొందే వారు సంబంధిత ధ్రువీకరణ పత్రాలను అప్లికేషన్ లో అప్లోడ్ చేయాలని ఆయన సూచించారు. పరీక్షకు హాజరయ్యే వారికి ప్రతి సబ్జెక్టుకు రూ.100 పరీక్ష ఫీజు ఉంటుందని,దివ్యాంగ విద్యార్థులకు పరీక్ష ఫీజులో రాయితీ ఉంటుందన్నారు.అనంతరం ఐఈడి కో ఆర్డినేటర్ జనార్ధన్ మాట్లాడుతూ ఓపెన్ స్కూల్ పరీక్షల లో క్రెడిట్ ఆక్యుములేషన్ పరీక్ష విధానం ఉంటుందన్నారు.పరీక్షకు హాజరయ్యే అభ్యాసకులు వారి సౌలభ్యం మేరకు ఒక సబ్జెక్టు లేక రెండు సబ్జెక్టులు పరీక్షకు హాజరు కావచ్చునని,వారికి ఇచ్చిన ఐదు సంవత్సరాల గడువులోపు అన్ని సబ్జెక్టులు పాసైన వెంటనే సర్టిఫికెట్ అందజేయడం జరుగుతుందన్నారు. పరీక్షలు సంవత్సరంలో రెండు పర్యాయాలు ఉంటాయని మార్చి,ఏప్రిల్ లో ఒకసారి,జూన్,జూలై మాసాలలో రెండవసారి జరుగుతాయన్నారు.కావున అభ్యాసకులు ఓపెన్ స్కూల్ పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.అనంతరం డైట్ ఇన్చార్జి ప్రిన్సిపాల్ అజయ్ కుమార్ మాట్లాడుతూ ఎంతో మంది చదువు మధ్యలో మానేసిన వారికి,పాఠశాలలకు వెళ్లి చదువుకునే అవకాశం లేని వారికి,ఇతర వృత్తులలో ఉన్న వారికి,వివిధ సంఘాలలో పనిచేసే వారికి,ఇంటి వద్ద నుండి చదువుకునే వారికి,సెలవులలో చదువుకునే వారికి ఈ ఓపెన్ స్కూల్ పరీక్షలు అనేవి చాలా ఉపయోగపడతాయన్నారు. ఓపెన్ స్కూల్ అడ్మిషన్ల ప్రక్రియను వేగవంతం చేయాలని అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారి శివప్రకాష్ రెడ్డి పిలుపునిచ్చారు.మంగళవారం రాయచోటి పట్టణంలోని డైట్ స్కూల్ హాల్లో అన్నమయ్య జిల్లా ఓపెన్ స్కూల్ ఏఐ కోఆర్డినేటర్ల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ఓపెన్ స్కూల్ పరీక్షల ద్వారా 14 సంవత్సరాలు వారు చదవగలిగిన,వ్రాయగలిగిన,పదవ తరగతి ఫెయిల్ అయిన,చదువు మధ్యలో మానేసిన వారికి ఓపెన్ స్కూల్ ద్వారా పదవ తరగతి చదువుకునే అవకాశం ఉందన్నారు.అలాగే ఇంటర్ చదువుకోవాలనుకున్న వారు 15 సంవత్సరాలు నిండిన,ఇంటర్ ఫెయిల్ అయిన మధ్యలో చదువు మానేసిన వారు ఓపెన్ స్కూల్ ద్వారా ఇంటర్మీడియట్ చదువుకునే అవకాశం ఉందన్నారు.ఓపెన్ స్కూల్ అనేది సరళమైన సార్వత్రిక విద్యా విధానం ద్వారా మహిళలు వృత్తి విద్యా కోర్సుల్లో పూర్తి కోర్సుల్లో ఉండేవారు రాజకీయ నాయకులు పలు రంగాలలో పనిచేసే వారు,వివిధ సంఘాలలో పనిచేసే వారు, సామాజికంగా ఆర్థికంగా వెలుగు బడిన వారికి ఈ ఓపెన్ స్కూల్ పరీక్షలు అనేవి ఒక గొప్ప సదవకాశం అని ఆయన అన్నారు.అనంతరం ఓపెన్ స్కూల్స్ రాష్ట్ర పరిశీలకుల అక్బర్ అలీ మాట్లాడుతూ ఓపెన్ స్కూల్ చదివేవారికి సెలవు దినాల్లో తరగతులు ఉంటాయని,ప్రభుత్వమే సరళమైన భాషలో స్వీయ బోధన కోసం తయారుచేసిన పుస్తకాలు అందజేయబడతాయన్నారు.అలాగే మహిళలు ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీలు,దివ్యాంగులతో పాటు మాజీ సైనిక ఉద్యోగులకు అడ్మిషన్ ఫీజులో రాయితీ ఉంటుందన్నారు.అభ్యాసకులు ఓపెన్ స్కూల్లో ప్రవేశం పొందినప్పటి నుండి ఐదు సంవత్సరాల లోపు తొమ్మిది పర్యాయాలు పరీక్షలకు హాజరయ్యే సౌలభ్యం ఉందన్నారు.అనంతరం అన్నమయ్య జిల్లా ఓపెన్ స్కూల్ కో ఆర్డినేటర్ కొండూరు శ్రీనివాసరాజు మాట్లాడుతూ ఓపెన్ స్కూల్లో ప్రవేశం పొందాలనుకునే అభ్యర్థులకు రిజిస్ట్రేషన్ ఫీజు రూ.200 లతో పాటు అడ్మిషన్ ఫీజు జనరల్ కేటగిరి అభ్యర్థులకు రూ.1400 లు,మహిళలు ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీలు,మాజీ సైనిక ఉద్యోగులకు రూ.900 ఉంటుందన్నారు.అలాగే అడ్మిషన్ ఫీజు రాయితీ పొందే వారు సంబంధిత ధ్రువీకరణ పత్రాలను అప్లికేషన్ లో అప్లోడ్ చేయాలని ఆయన సూచించారు. పరీక్షకు హాజరయ్యే వారికి ప్రతి సబ్జెక్టుకు రూ.100 పరీక్ష ఫీజు ఉంటుందని,దివ్యాంగ విద్యార్థులకు పరీక్ష ఫీజులో రాయితీ ఉంటుందన్నారు.అనంతరం ఐఈడి కో ఆర్డినేటర్ జనార్ధన్ మాట్లాడుతూ ఓపెన్ స్కూల్ పరీక్షల లో క్రెడిట్ ఆక్యుములేషన్ పరీక్ష విధానం ఉంటుందన్నారు.పరీక్షకు హాజరయ్యే అభ్యాసకులు వారి సౌలభ్యం మేరకు ఒక సబ్జెక్టు లేక రెండు సబ్జెక్టులు పరీక్షకు హాజరు కావచ్చునని,వారికి ఇచ్చిన ఐదు సంవత్సరాల గడువులోపు అన్ని సబ్జెక్టులు పాసైన వెంటనే సర్టిఫికెట్ అందజేయడం జరుగుతుందన్నారు. పరీక్షలు సంవత్సరంలో రెండు పర్యాయాలు ఉంటాయని మార్చి,ఏప్రిల్ లో ఒకసారి,జూన్,జూలై మాసాలలో రెండవసారి జరుగుతాయన్నారు.కావున అభ్యాసకులు ఓపెన్ స్కూల్ పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.అనంతరం డైట్ ఇన్చార్జి ప్రిన్సిపాల్ అజయ్ కుమార్ మాట్లాడుతూ ఎంతో మంది చదువు మధ్యలో మానేసిన వారికి,పాఠశాలలకు వెళ్లి చదువుకునే అవకాశం లేని వారికి,ఇతర వృత్తులలో ఉన్న వారికి,వివిధ సంఘాలలో పనిచేసే వారికి,ఇంటి వద్ద నుండి చదువుకునే వారికి,సెలవులలో చదువుకునే వారికి ఈ ఓపెన్ స్కూల్ పరీక్షలు అనేవి చాలా ఉపయోగపడతాయన్నారు.

# మున్సిపల్ ఉద్యోగుల ప్రాంతీయ సదస్సు జయప్రదం చేద్దాం



రాయల్ జర్నలిజం రాయచోటి ఆగస్టు : ఆగస్టు 10 రెండవ శనివారం నాడు అనంతపురం విద్యానగర్ సంపలత కమ్యూనిటీ హాల్ నందు రాష్ట్ర అధ్యక్షులు కృష్ణ మోహన్ రావు గారి అధ్యక్షత నఏర్పాటు చేసిన రాయలసీమ మున్సిపల్ ఉద్యోగుల ప్రాంతీయ సదస్సుకు ఉమ్మడి కడప జిల్లా తో పాటు,ఉమ్మడి కర్నూల్,చిత్తూరు %ఉ%అనంతపురం జిల్లాల్లోని అన్ని మున్సిపాలిటీల మినిస్ట్రీరియల్ సిబ్బంది,పరిపాలనా కార్యదర్శులు తప్పక హాజరై జయప్రదం చేయాలని మున్సిపల్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ %దీ%.మల్లికార్జున పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి పురపరిపాలన శాఖ అనంతపురం ప్రాంతీయ సంచాలకులు శ్రీ పి .వి.వి.ఎస్ .ఎస్మూర్తి తో పాటు,ఇతర అధికారులు హాజరగుతున్నట్లు తెలిపారు.కావున రాయలసీమలోని అన్ని మున్సిపాలిటీల మినిస్ట్రీరియల్ సిబ్బంది తో పాటు సచివాలయ పరిపాలనా కార్యదర్శులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

# కేసీ కాలువలోకి మురికి నీరు వదలడం పై అధికారుల చర్యలు



రాయల్ జర్నలిజం .చెన్నూరు, ఆగస్టు 6 : స్థానిక రాజుల కాలనీ నుంచి జాతీయ రహదారి వరకు కేసి ఉపకాలవలోకి ఇరువైపులా ఉన్న నివాసాల యజమానుల చర్యలు తీసుకున్నట్లు పంచాయతీ కార్యదర్శి రామసుబ్బారెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా మంగళవారం నీటిపారుదల శాఖ అధికారితో కలిసి ఇంటి యజమానుదారులను హెచ్చరించడం జరిగింది. ప్రతి ఇంటికి నీటి సంపులు ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు .కేసి ఉపకాలవలో నీళు కలుషితమవుతున్నందున గ్రామాల దిగువ ప్రాంత ప్రజలు, రైతులు ఫిర్యాదు చేయడం వలన స్థానిక ఎమ్మెల్యే ఆదేశాల మేరకు చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలియజేశారు. గతంలో ఈ విషయంపై యజమానులకు నోటీసులు జారీ చేశామన్నారు.గత మండల సర్వసభ్య సమావేశంలో దిగువ ప్రాంతం రైతులు, ప్రజలు, ఎమ్మెల్యే చైతన్య రెడ్డికి ఫిర్యాదు చేయడం జరిగింది అన్నారు .కావున ఈ విషయాలపై చర్యలు చేపడుతున్నట్టు చెప్పారు.

# దశాబ్దాలుగా ఎదురు చూస్తున్న ప్రభుత్వ శిక్షణ సంస్థల హెల్త్ అసిస్టెంట్లను వెంటనే రెగ్యులర్ చేయాలి



రాయల్ జర్నలిజం రాయచోటి ఆగస్టు 6 : రాష్ట్ర ప్రభుత్వ సాధారణ (విజిలెన్స్ ,ఎన్ఫోర్స్మెంట్ ) శాఖ మరియు ఏపి పారా మెడికల్ బోర్డులు వైద్య ఆరోగ్య శాఖలోని మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ల(మెల్)లకు ఆ నాలుగు బోగస్ శిక్షణ సంస్థల సర్టిఫికేట్లు ఏరివేతకు కూటమి ( టిడిపి, జనసేన, బిజెపి) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ నిర్ణయం తీసుకోవాలని ఏపీ డియస్సి కాంట్రాక్టు పారామెడికల్ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి మంగళవారం ఒక ప్రకటన ద్వారా వేడుకోన్నారు. బోగస్ సర్టిఫికేట్లు ఏరివేసి ఆ నాలుగు బోగస్ శిక్షణ సంస్థల కబందస్తాల నుండి, వైద్య ఆరోగ్యశాఖను,బాధితులను ఏపి కేబినెట్ కాపాడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖలోని బోగస్ సర్టిఫికేట్ల గురించి సమాచార హక్కు చట్టం ద్వారా అసలు నిజాలను, వాస్తవాలను వెలుగులోనికి తెచ్చిన, బోగస్ శిక్షణ సంస్థల సర్టిఫికేట్లు ఏరివేతకు ఏపి లోకాయుక్త సంస్థకు పిర్యాదు చేసిన,మిడియా ద్వారా ప్రభుత్వం,ప్రజల దృష్టికి తీసుకెళ్లున్న బోగస్ సర్టిఫికేట్లు వ్యతిరేక ఉద్యమకారులకు రాష్ట్ర ప్రభుత్వం రక్షణ కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వ శిక్షణ సంస్థలైన ప్రభుత్వ వైద్య కళాశాలయందు శానిటరీ ఇన్స్పెక్టర్ ట్రైనింగ్ కోర్సు, ప్రాంతీయ ఆరోగ్య కుటుంబ సంక్షేమ శిక్షణ సంస్థల యందు మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ (మెల్) ట్రైనింగ్ కోర్సు లందు ఇంటర్మీడియట్ అర్హతతో, మెరిట్ ఆధారంగా, రూల్ ఆఫ్ రిజర్వేషన్, లోకల్ నాన్ –లోకల్ రిజర్వేషన్ ద్వారా సిట్లు పోంది,స్టైపండ్ తీసుకొని, తప్పనిసరిగా ప్రభుత్వ ఉద్యోగం చేస్తామని అగ్రిమెంటు ఇచ్చి శిక్షణ పొంది, కాంట్రాక్టు ఉద్యోగులను పొంది దశాబ్దాలుగా ఎదురు చూస్తున్న మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్లను వెంటనే రెగ్యులర్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# ప్రభుత్వ వసతి గృహా విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి

### వసతి గృహ విద్యార్థులకు శాశ్వత భవనాలను నిర్మించాలి

### పెరిగిన మార్కెట్ ధరల అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచాలి: ఏఐఎస్ఎఫ్ డిమాండ్




రాయల్ జర్నలిజం రాయచోటి ఆగస్టు 6 : ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా అన్నమయ్య జిల్లా సమితి ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి వసతి గృహ విద్యార్థుల సమస్యల పైన కలెక్టర్ రేట్ వద్ద హాస్టల్ విద్యార్థులతో కలిసి ధర్నా కార్యక్రమం నిర్వహించిన అనంతరం జాయింట్ కలెక్టర్ గారికి వినతి పత్రం అందజేశారు . ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ అన్నమయ్య జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు మాధవ్, కోటేశ్వరరావు లు మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ వసతి గృహ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. బడుగు, బలహీన, పేద విద్యార్థులు చదువు అభ్యసించాలంటే సంక్షేమ వసతి గృహాలు తప్ప మరే గత్యంతరంలేని స్థితి నెలకొంది.ఇటువంటి పరిస్థితులలో జిల్లా వ్యాప్తంగా 75% ప్రభుత్వ వసతి గృహాలు అద్దె భవనాలలో ఉన్నాయి. 25% ప్రభుత్వ భవనాలు ఉన్నప్పటికీ శిథిలావస్థకు చేరుకొని వర్షం పడినప్పుడు తడవడం, గోడలు ముట్టుకుంటే కరెంటు షాక్ తగలడం, ఎప్పుడు కూలిపోతాయో తెలియని పరిస్థితులలో వసతి గృహాలు ఉన్నాయని వారు అన్నారు. అదేవిధంగా అనేక హాస్టల్స్ లో త్రాగడానికి నీరు, మరుగుదొడ్లు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు . అమ్మాయిల హాస్టల్స్ దగ్గర సి.సి కెమెరాలు లేకపోవడం వలన ఆకతాయిలు హాస్టల్స్ చుట్టూ తిరుగుతూ విద్యార్థినిలను వేధిస్తున్నారనీ వారు అన్నారు.ప్రస్తుతం నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటుతున్న నేపథ్యంలో మెస్ బిల్లు 2,500 కు పెంచాలని వారు డిమాండ్ చేశారు. కొత్తగా అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటి కావడం ఎనిమిది డిగ్రీ కళాశాలలు 8 జూనియర్ కళాశాలలు,6 ఒకేషనల్ కళాశాలలు, రెండు పాలిటెక్నిక్ కళాశాలలు ,రెండు ఐటిఐ కళాశాలలు ఉన్నాయి. వందల మంది విద్యార్థులు ఆయా కళాశాలలో విద్యను అభ్యసిస్తున్నారు. కానీ వసతి గృహాలలో సీట్లు పరిమితంగా ఉండటం వలన అనేకమంది విద్యార్థిని విద్యార్థులకు హాస్టల్స్ లో సీట్లు లభించకపోవడం వలన అనేకమంది విద్యార్థులు విద్యకు దూరమయ్యే ప్రమాదం నెలకొందని హాస్టల్స్ లో సీట్ల సంఖ్యను పెంచాలని వారు డిమాండ్ చేశారు.వెంటనే వసతి గృహ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాయచోటి నియోజకవర్గం అధ్యక్షుడు ప్రశాంత్, ఉపాధ్యక్షుడు కార్తీక్, నాయకులు వాసుదేవ నాయక్, కుమార్, సతీష్ నాయక్, మురళి , సుభాన్ భాష, అంజన్ రెడ్డి, శ్రీకాంత్, తదితరులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ సీజన్ గాను పంటల నమోదు చేసుకోవాలి

### చెన్నూరు మండలం వ్యవసాయ అధికారి. కే శ్రీదేవి



రాయల్ జర్నలిజం.చెన్నూరు. ఆగస్టు.6 : ఖరీఫ్ సీజన్2024 సంవత్సరం సీజన్ గాను పంటల నమోదు ప్రక్రియ చెన్నూరు మండలంలో ప్రారంభించడం జరిగిందని చెన్నూరు మండలం వ్యవసాయ అధికారి. కే శ్రీదేవి తెలిపారు. పంట వేసిన రైతులందరూ ఈ పంట ద్వారా ఆయా పంటలను నమో చేసుకోవాలని రైతులకు సూచించారు. దీని కొరకు మీ గ్రామం పరిధిలో రైతు సేవ కేంద్రాలను సంప్రదించాలని కోరారు. ముందుగా మినుము పంట వేసిన రైతులు పంట 45- 50 రోజుల వయసులో ఉన్నందున త్వరితిగతిన పంట నమోదు చేసుకోగలరని తెలియజేశారు. చెన్నూరు మండలంలో ముళ్ళపల్లి. శివాలపల్లి. రామనపల్లి. రాచనాయపల్లి. దుగ్గినపల్లి. రెవెన్యూ గ్రామాల రైతులు మినుము పంటను నమో చేసుకోవాలన్నారు. పంట నమోదు చేసుకోవడం వలన రైతులు పంట నష్టం. పరిహారం. సున్నా వడ్డీ. పంట రుణాలు పొందవచ్చు అన్నారు. కావున రైతులు దగ్గర్లో ఉన్న రైతు సేవ కేంద్రాల్లో ఏఈఓ లను సంప్రదించాలని కోరారు.

# సర్వసభ్య సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే అరవ శ్రీధర్



రాయల్ జర్నలిజం రైల్వే కోడూరు: రైల్వే కోడూరు పట్టణంలోని ఎంపీడీవో ఆఫీస్ నందు జరిగిన సర్వసభ్య సమావేశం మరియు మండల మీటింగ్ కు మొట్టమొదటిసారిగా హాజరైన రైల్వే కోడూరు నియోజకవర్గం టిడిపి పార్టీ ఇంచార్జ్ ముక్కారూపానంద రెడ్డి , రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ అనంతరం మండల అధికారులతో ఒక్కోరుగా పరిచయం చేసుకుంటూ వారు ప్రభుత్వ పథకాలు వివరించారు, అభివృద్ధికి కావాల్సిన పలు విషయాలపై చర్చించారు, అధికారులు గత ప్రభుత్వంలో మొదలుపెట్టి పూర్తికాని పనులు గురించి ప్రస్తావించారు, రెవెన్యూ,ఎంపీడీవో, పోలీస్ శాఖ, ఎడ్యుకేషన్, హౌసింగ్, ఐసిడిసి,ఎలక్ట్రిసిటీ, ఐ కే బి వెలుగు,యం జి యం జి ఎస్, అగ్రికల్చర్, ఇరిగేషన్ డిపార్ట్మెంట్స్ పలు శాఖ అధికారుల సమావేశంలో పాల్గొని మండలంలోని సమస్యలను, పెండింగ్లో ఉన్న పనులను, జరగవలసిన అభివృద్ధి గురించి వివరించారు. ముక్కారూపానంద రెడ్డి ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రచార సమయంలో ప్రజలకు ఇచ్చిన పలు వాగ్దానాలు వాటి పరిష్కార దిశగా అధికారులు అడుగులు వేయాలని అంతేకాకుండా ఎన్నికల ముందు మాత్రమే రాజకీయం, ఆ తర్వాత నియోజకవర్గ అభివృద్ధి నాకు ముఖ్యం, చేస్తున్న పనులలో నాణ్యతను పెంపొందించాలని, అధికారులు సమయపాలన పాటిస్తూ ప్రజలతో జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు, ఈ కార్యక్రమంలో తాతంశెట్టి నాగేంద్ర ,ఎంపీపీ, ఎంపీటీసీలు, జడ్పిటిసి,సర్పంచులు,వైస్ సర్పంచ్ లో, వైస్ ప్రెసిడెంట్లు, ఎన్డీఏ కూటమి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మంత్రి చొరవతో తెరుచుకున్న నీటికాలువలు



రాయల్ జర్నలిజంరాయచోటి ఆగస్టు 6: మంత్రి చొరవతో తెరుచుకున్న కంచాలమ్మ గండి చెరువు కాలువలుగత వైసిపి ప్రభుత్వం లో కంచాలమ్మ గండి చెరువు తూములు మూత పడడంతో రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చొరవతో ఎట్టకేలకు తెరుచుకున్నాయి.అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని ఎగువ ఆబ్బవరం గ్రామంలో గల కంచాలమ్మ గండి కాలువ తూములను గత ప్రభుత్వంలో పూడ్చివేశారు.ఈ గండి నుంచి ఐదు కాలువల ద్వారా దిగువ ఆయకట్టు ప్రాంతానికి నీటిని అందించేవారు.ఈ కాలువలకు సంబంధించి సుమారు 500 ఎకరాలకు పైగా ఆయకట్టు ప్రాంతం ఉంది. అయితే గత వైసిపి ప్రభుత్వం కాలువల తూములను పూజించడంతో కంచాలమ్మ గండి చెరువు కింద ఆయకట్టు భూములన్నీ బీళ్ళుగా మారాయి.ఈ క్రమంలో కంచాలమ్మ గండి చెరువు కాలువలు పూడ్చివేసిన విషయాన్ని ఎగువ అబ్బవరం గ్రామ టీడీపీ నాయకులు వీరబల్లి వెంకటసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులు మంత్రి మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పూర్తి వేసిన కాలువలను పునరుద్ధరించి కంచాలమ్మ గండి చెరువు కింది భాగంలోని ఆయకట్టు భూములకు సాగునీరు అందించాలని విన్నవించారు. ఇందుకు వెంటనే స్పందించిన మంత్రి మండిపల్లి ఆదేశాలతో అధికారులు జెసిపిలి ఏర్పాటు చేసి గత వైసిపి ప్రభుత్వం లో పూర్తి చేసిన కంచాలమ్మ గండి చెరువు కాలువల పనులను పునరుద్ధరించి తూములు తెరవడంతో ఎగువ అబ్బవరం గ్రామ ప్రజల ఆకాంక్ష ఫలించినట్లయింది.ఈ క్రమంలోనే కంచాలమ్మ గండి చెరువు ఆయకట్టు కింద వందల ఎకరాల భూములు సాగునీటితో సస్యశ్యామలం కానుండడంతో ఎగువ అబ్బవరం రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# ఐటీఆర్ ఫైలింగ్ తర్వాత ఆదాయపు పన్ను శాఖ నోటీసులు పంపితే ఏం చేయాలి?

అమరావతి : ఐటీఆర్ దాఖలు చేసే గడువు జూలై 31తో ముగిసింది. ఇప్పటి వరకు దాదాపు 7.28 కోట్ల ఆదాయపు పన్ను రిటర్నులు దాఖలయ్యాయి. ఈ కోట్లాది మంది పన్ను దాఖలు చేసినవారిలో ఆదాయపు పన్ను శాఖ తప్పు ఐటీఆర్ ఫారమ్‌ను ఎంచుకోవడం ద్వారా లేదా అన్ని ఆదాయ వనరులను వెల్లడించకుండా ఐటీఆర్ దాఖలు చేసిన పన్ను చెల్లింపుదారులను కనిపెడుతుంది.అటువంటివారికి మెయిల్ ద్వారా తప్పును తెలియజేస్తుంది. ఐటీఆర్ దాఖలు చేయకపోవడం, పన్ను చెల్లించకపోవడం, ఆదాయాన్ని వెల్లడించకపోవడం వంటి పలు సమస్యల కారణంగా నోటీసులు జారీ చేస్తారు. వివిధ ఆదాయపు పన్ను నోటీసుల వివరాలు, వాటికి ఎలా స్పందించాలో తెలుసుకోవడం మంచిది.

**ఐటీ నోటీసు :** మీరు జీతం పొందే ఉద్యోగైతే, కంపెనీ మీ తరపున పన్ను తీసివేసి చెల్లిస్తే ఐటీఆర్ ఫైల్ చేయడం తప్పనిసరి. కొత్త పన్ను విధానంలో వార్షిక ఆదాయం రూ. 3 లక్షలు, పాత పన్ను విధానంలో రూ. 2.5 లక్షల వార్షిక ఆదాయం కంటే తక్కువ ఉన్నవారికి మాత్రమే ఆదాయపు పన్ను రిటర్న్‌ల దాఖలు నుండి మినహాయింపు ఉంది. మీ కంపెనీ మీ జీతం నుండి టీడీఎస్‌ని తీసివేసినట్లయితే మీ జీతం ఐటీ చట్టాల కింద పేర్కొన్న ప్రాథమిక మినహాయింపు పరిమితుల కంటే ఎక్కువగా ఉందని అర్థం. ఐటీఆర్ ఫైల్ చేయడంలో వైఫల్యం మీకు ఆదాయపు పన్ను నోటీసు రావొచ్చు.ఐటీఆర్ ఫైల్ చేయడంలో విఫలమైన వ్యక్తులు సెక్షన్లు 139(9), 143(1), 143(2), 143(3), 245, 144, 147, 144తో సహా ఆదాయపు పన్ను చట్టం, 1961లోని అనేక సెక్షన్ల కింద నోటీసులు అందుకుంటారు.

**సరైన కారణం ఎంచుకోండి :** మీ జీతం నుండి టీడీఎస్ తీసివేసినా ఐటీఆర్ తప్పనిసరిగా ఫైల్ చేయాలి. గడువులోగా దాఖలు చేసినట్లయితే ఆదాయ లెక్కింపు, పెట్టుబడి రుజువును సమర్పించవచ్చు. గడువు ముగిసిన తర్వాత పన్ను ఎగవేత లేదని నిరూపించడానికి ఆదాయ లెక్కింపు, పెట్టుబడి రుజువు సమర్పించాలి. మెయిల్ ద్వారా ఐటీఆర్ ఫైల్ చేయనట్లు మీకు నోటీసు వస్తే, మీరు ఆదాయపు పన్ను ఇ-ఫైలింగ్ వెబ్‌సైట్‌కి లాగిన్ చేయడం ద్వారా ఆన్‌లైన్‌లో ప్రత్యుత్తరం ఇవ్వవచ్చు. మీ నోటిఫికేషన్‌ను కనుగొని, పోర్టల్‌లో పేర్కొన్న ఫైల్ చేయకపోవడానికి





గల కారణాలలో ఒకదాన్ని ఎంచుకోండి.

**ఫారం 26Aతో సరిపోల్చండి :** మీ పన్ను మొత్తం, ఐటీఆర్‌లోని ఫారం 26AS సరిపోలకపోతే, మీకు ఐటీ నోటీసు వస్తుంది. టీడీఎస్, ఐటీఆర్‌కు వ్యతిరేకంగా ఫారమ్ 26ASలో పన్ను క్రెడిట్‌లను తనిఖీ చేయండి. ఏవైనా వ్యత్యాసాలను ఉంటే సరి చేయండి. తదనుగుణంగా మీ ఆదాయపు పన్ను వివరాలను అప్‌డేట్ చేయాలి. సవరించిన ఐటీఆర్ ని ఫైల్ చేయండి.మీ మొత్తం ఆదాయాన్ని వెల్లడించనందుకు మీరు నోటీసు అందుకోవచ్చు. పన్ను శాఖ ఈ సమాచారాన్ని బ్యాంకు వడ్డీ, పన్ను మినహాయింపులు, వార్షిక సమాచార ప్రకటనల వంటి వివిధ విషయాల నుంచి కనుగొనవచ్చు. వివిధ వనరుల నుండి మీ ఆదాయాన్ని తనిఖీ చేసి.. దానిని ఫారమ్ 26ASతో సరిపోల్చండి. మీరు ఏవైనా ఆదాయ వివరాలను మిస్ అయితే మీ ఐటీఆర్‌ని అప్‌డేట్ చేసి ఫైల్ చేయండి.

**నోటీసు వస్తే ఏం చేయాలి? :** ఆదాయపు పన్ను నోటీసు అందుకున్న తర్వాత మీరు చేయవలసిన మొదటి విషయం ఏమిటంటే దానిని జాగ్రత్తగా చదివి అర్థం చేసుకోవడం. ఆదాయపు పన్ను శాఖ, ఆదాయపు పన్ను చట్టం, 1961లోని వివిధ సెక్షన్ల కింద పన్ను చెల్లింపుదారులకు నోటీసులు జారీ చేస్తుంది. ఒక్కో రకమైన నోటిఫికేషన్ ఒక్కో ప్రయోజనం కోసం పంపిస్తారు.నోటీసులో పేరు, పాన్ నంబర్, అసెస్‌మెంట్ సంవత్సరాన్ని తనిఖీ చేయండి. నోటీసు మీకు సంబంధించినదని నిర్ధారించుకోండి. ఆదాయపు పన్ను వెబ్‌సైట్‌లో నోటీసును చెక్ చేయండి. నోటీసులోని సూచనలను అనుసరించండి, అవసరమైనవి చేయాల్సి ఉంటుంది.

# ఎలక్ట్రిక్ వాహనాల యజమానులకు షాక్.. భయపెడుతున్న నిర్వహణ ఖర్చులు



అమరావతి : ఇటీవల కాలంలో ఎలక్ట్రిక్ స్కూటర్ల వినియోగం విపరీతంగా పెరిగింది. ద్విచక్ర వాహనాలు కొనుగోలు చేయాలనుకునే వారందరూ వీటికి మొదటి ప్రాధాన్యం ఇస్తున్నారు. పెరుగుతున్న పెట్రోలు ధరలకు భయపడి వీటివైపు మొగ్గు చూపుతున్నారు. మహిళలు కూడా చాలా సులభంగా నడపగలిగే అవకాశం ఉండడంతో వీటి విక్రయాలు బాగా పెరిగాయి. ఇంత వరకూ బాగానే ఉన్నా ఎలక్ట్రిక్ స్కూటర్లకు మెయింటెనెన్స్ (నిర్వహణ ఖర్చులు) అధికంగా అవుతున్నట్టు తెలుస్తోంది. ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా అనేక మంది షేర్ చేశారు. వాటి వెనుక గల కారణాలను తెలుసుకుందాం.

**నిర్వహణ ఖర్చులు అధికం :** ఎలక్ట్రిక్ స్కూటర్ కు సంబంధించి ఇటీవల ఓ ట్వీట్ వైరల్ అయ్యింది. ఏథర్ స్కూటర్ ను సర్వీస్ చేయిస్తే రూ.8 వేలు బిల్లు అయ్యిందని ఒక యాజమాని పోస్ట్ చేశాడు. తన పదేళ్ల నాటి పాత కారుకు కూడా అంత కావడం లేదని తెలిపాడు. సర్వీస్ ధర ఎక్కువగా ఉండడంతో ఆవేదన వ్యక్తం చేశాడు. సాధారణంగా ఐసీఈ వాహనాలతో పోల్చితే ఈవీలకు నిర్వహణ ఖర్చులు తక్కువగా ఉంటాయి. కానీ మెయింటెనెన్స్ ఖర్చులు ఎక్కువగా ఉన్నట్టు తెలుస్తోంది.

**రిపేర్లు తప్పనిసరి :** ఏథర్ ఎలక్ట్రిక్ స్కూటర్ ను కొనుగోలు చేసి కేవలం నాలుగేళ్ల మాత్రమే అయ్యింది. అలాగే 13,398 కిలోమీటర్లు తిరిగినట్టు స్పీడో మీటర్ లో చూపిస్తోంది. ఇలాంటి పరిస్థితిలో వాహనానికి సాధారణంగా పెద్ద మరమ్మతులు అవసరం లేదు. ఈవీలతో పాటు ఐసీఈ స్కూటర్లకు వర్తిస్తుంది. ఇలాంటి సమయంలో స్కూటర్ కు రూ.8 వేల నిర్వహణ బిల్లులు వస్తే ఎవ్వరికైనా ఇబ్బంది కలుగుతుంది.

**అధిక బిల్లులు :** మరో ఏథర్ యజమాని చేసిన పోస్ట్ ప్రకారం.. అతడి స్కూటర్ చార్జింగ్ ఆగిపోవడంతో పాటు పీవో14 ఎర్రర్ చూపించింది. ఆ స్కూటర్ ను సర్వీసింగ్ కేంద్రానికి తీసుకువెళితే పలు సమస్యలను గుర్తించారు. కానీ ఆయా విభాగాలపై వారంటీ కేవలం ఒక ఏడాది మాత్రమే ఉంది. దీంతో యజమానికి ఖరీదైన భాగాలను మార్చడం తప్ప వేరే మార్గం లేకపోయింది. అలాగే అతడు రెండు నెలలుగా ఏథర్ సర్వీస్ ప్యాక్ ను పొందడానికి ప్రయత్నిస్తున్నాడు. కానీ ఫలితం లేకపోయింది. ఆ సర్వీస్ ప్యాక్ యాక్టివ్‌గా ఉంటే, నిర్వహణ బిల్లు తక్కువగా వచ్చి ఉండేది.

**రిప్లేస్‌మెంట్ ఖర్చే అధికం :** కొన్ని పోస్టులు వైరల్ అయిన తర్వాత మరికొందరు తమ అనుభవాలను పంచుకున్నారు. ఆ ప్రకారం.. మొదటి తరం ఏథర్ స్కూటర్లలో నిర్వహణ ఖర్చు అధికంగా ఉన్నట్టు తెలిపారు. మొదటి వంద ప్రీ ఆర్డర్ జాబితాలోని ఓ వినియోగదారుడు తన స్కూటర్ మిడ్ అసెంబ్లీ భర్తీ చేశారని, దాన్ని రిపేర్ చేసే అవకాశం లేదన్నారు. దీంతో రీప్లేస్ మెంట్ ఖర్చు రూ.16 వేలు అయ్యింది.

# ఇది పవన్ దెబ్బ వైసీపీ ఖాళీ అవుతోందా?

అమరావతి : అధికారం కోల్పోయిన తర్వాత రాజకీయం చేయడం ఇప్పుడు వైఎస్ జగన్ కు చాలా కష్టంగా మారుతోంది. ప్రజల్లోకి వెళ్లేందుకు జగన్ చేస్తున్న ప్రయత్నాలు అంతగా ఫలించకపోవడం ఒకటి అయితే ఇప్పుడు వైసీపీ నుంచి ఎప్పుడు, ఎవరు, ఏ విధంగా బయటకు వెళ్ళిపోతారు అనేది ఆందోళన కలిగిస్తోంది.గత ప్రభుత్వంలో అవినీతి కార్యక్రమాలు చేసిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు అందరూ ఇప్పుడు బయట పడటానికి పార్టీ మార్పునే నమ్ముకున్నట్టుగా స్పష్టంగా అర్థమవుతోంది. టీడీపీలోకి ఎంట్రీ లేదని ఆ పార్టీ అధిష్టానం చెప్పడంతో జనసేన గడప తొక్కుతున్నట్టుగానే కనపడుతోంది.ఇటీవల మద్దాలి గిరి వైసీపీ సభ్యత్వానికి రాజీనామా చేసి జనసేనలో జాయిన్ అయ్యేందుకు నాదెండ్ల మనోహర్ ద్వారా ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నట్టుగా వార్తలు వస్తున్నాయి. ఆయనతో పాటుగా గుంటూరు మేయర్ కావేటి మనోహర్ నాయుడు కూడా పార్టీ మారేందుకు రంగం సిద్ధం చేసుకున్నారని, ఇద్దరూ కలిసి ఒకే రోజు జనసేనలోకి వెళ్లేందుకు ప్రయత్నం చేస్తున్నారని రాజకీయ వర్గాల్లో పెద్ద చర్చే జరిగింది. ఇక గుంటూరు పార్లమెంట్ ఇంచార్జ్ గా ఉన్న కిలారి వెంకట రోశయ్య కూడా పార్టీ మారే ప్రయత్నం చాలా గట్టిగా చేసారు.వైసీపీకి రాజీనామా చేసిన అనంతరం ఆయన నేరుగా జనసేన పార్టీ ఆఫీస్ కి వెళ్ళారు. కాని పార్టీ మారడం ఎందుకో కుదరలేదు. గుంటూరు టీడీపీ నేతల నుంచి వ్యతిరేకత రావడంతోనే ఆయన చేరిక జనసేనలో ఆగింది అనే వార్తలు వచ్చాయి. ఇప్పుడు మరో నేత కూడా పార్టీ మారేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. ఆయన కూడా జనసేనలోకి చేరడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఆయనే పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు. గత కొన్నాళ్ళుగా పార్టీ మారతారు అనే వార్తలను నిజం చేస్తూ రాజీనామా చేసేందుకు సిద్ధం అయ్యారు.ఆయనతో పాటుగా తూర్పు గోదావరి జిల్లాకు చెందిన కీలక నేతలు జనసేనలో



చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. అలాగే కుప్పం నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్సీ భరత్ కూడా ఇప్పుడు జనసేనలో చేరే ప్రయత్నాలు ముమ్మరం చేసారు. ఆయన నియోజకవర్గానికి దూరంగానే ఉంటున్నారు. కడప జిల్లాకు చెందిన పలువురు నేతలు కూడా ఇప్పుడు వైసీపీకి గుడ్ బై చెప్పి జనసేన తీర్థం పుచ్చుకునే ఆలోచనలో ఉన్నట్టుగా రాజకీయ వర్గాలు అంటున్నాయి. ఇలా టీడీపీలోకి ఎంట్రీ లేని వైసీపీ నేతలను పవన్ తన పార్టీలోకి తీసుకుంటున్నారు.దీని ద్వారా జనసేన పార్టీ బలోపేతం అయ్యే అవకాశాలు ఉన్నాయని పవన్ భావిస్తున్నారు. అయితే గతంలో టీడీపీ నేతలను ఇబ్బంది పెట్టిన వారిని కాకుండా సౌమ్యులుగా గుర్తింపు ఉన్న వారినే పవన్ ఆహ్వానిస్తున్నారు. అలాగే అవినీతి వ్యవహారాల్లో ఉన్న నేతలను ఆయన పక్కన పెట్టేస్తున్నారు. వైసీపీని భూస్థాపితం చేసే దిశగా పవన్ అడుగులు ఉన్నాయని రాజకీయ వర్గాలు అంటున్నాయి. చీరాలకు చెందిన కరణం కుటుంబం కూడా ఇప్పుడు వైసీపీ నుంచి బయటకు వచ్చి జనసేన తీర్థం పుచ్చుకునే ఆలోచనలో ఉంది. ఇలా వైసీపీలో పట్టున్న మంచి నేతలకు పవన్ స్వాగతం పలుకుతున్నట్టుగా తెలుస్తోంది.

# ఎండు ద్రాక్షను వీళ్లు మాత్రం అస్సలు తిన కూడదట..! తప్పక తెలుసుకోండి..



అమరావతి :ఎండు ద్రాక్ష ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఇందులో ఐరన్, ఫైబర్, ప్రొటీన్, క్యాల్షియం వంటి పోషకాలు లభిస్తాయి. బరువు తగ్గాలని ఆలోచిస్తున్నట్లయితే.ఎక్కువ ఎండుద్రాక్షకు దూరంగా ఉంటే మంచిదని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే దీనిని తింటే బరువు పెరుగుతారు. ఫ్రక్టోజ్, గ్లూకోజ్ ఎండుద్రాక్షలో సమృద్ధిగా ఉంటాయి. ఇవి బరువును పెంచుతాయి. కాబట్టి.. దాని పరిమాణాన్ని పరిమితంగా ఉండాలని అంటున్నారు.మధుమేహంతో బాధపడేవారు ఎండు ద్రాక్ష తీసుకోవడం తగ్గించాలంటున్నారు నిపుణుల. . ఇవి గ్లైసెమిక్ ఇండెక్స్‌లో ఎక్కువగా ఉంటాయి. అలాగే, జీర్ణ సమస్యలతో బాధపడేవారు కూడా వీటికి దూరంగా ఉండాలి. ద్రాక్ష జీర్ణక్రియకు మంచిదే అయినప్పటికీ, వాటిని ఎక్కువగా తినడం వల్ల జీర్ణ సమస్యలు ఎక్కువగా ఉంటాయి.కిడ్నీ సమస్యలు ఉన్నవారు కూడా కిస్‌మిస్ తినకూడదని చెబుతున్నారు. ద్రాక్షలో ఆక్సలేట్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది కిడ్నీలో రాళ్లకు కారణమవుతుంది. కాబట్టి, కిడ్నీ సంబంధిత సమస్యలు ఉన్నవారు దీన్ని తీసుకునేటప్పుడు కొంచెం జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే, కిస్‌మిస్ ఎక్కువగా తీసుకోవటం వల్ల కిడ్నీ స్టోన్ సమస్యను మరింత పెంచుతుంది.ద్రాక్షలో పీచు ఎక్కువగా ఉంటుంది. కాబట్టి జీర్ణకోశ సంబంధిత రుగ్మతలు ఉన్నవారు కిస్‌మిస్ తింటే సమస్యలు మరింత ఎక్కువగా ఎదురుకావచ్చు. అటువంటి పరిస్థితిలో, ద్రాక్ష తినడం వారి సమస్యలను పెంచుతుంది.అలాగే, గ్రేప్ అలెర్జీ బాధితులు ద్రాక్షను తినకూడదు. ఎందుకంటే ద్రాక్షలో సల్ఫైడ్ ఉంటుంది. డ్రైఫ్రూట్స్‌లో సాధారణంగా కనిపించే వాటిలో ఇది ఒకటి. దీన్ని ఎక్కువగా తినడం వల్ల అలర్జీ ఉన్నవారికి సమస్యలు వస్తాయి. అదేవిధంగా, ద్రాక్షను ఒకేసారి ఎక్కువగా తినకూడదు. ఎందుకంటే వాటిని ఎక్కువగా తినడం వల్ల అనేక సమస్యలు వస్తాయి.

# మరోసారి భద్రత విఫలం.. తాజ్ మహల్‌లోకి గంగాజలంతో వచ్చిన మహిళ

అమరావతి : తాజ్ మహల్ భద్రత మరోసారి విఫలమైంది. గంగాజలం అందించే అంశం మరోసారి తెరపైకి వచ్చింది. సోమవారం తాజ్ కాంప్లెక్స్‌లో ఓ మహిళ గంగాజలాన్ని సమర్పించి.. శివుడి ఫోటోతో కూడిన జెండాను కూడా ఎగురవేసింది.వెంటనే ఈ విషయం తెలుసుకుని ఘటనాస్థలికి చేరుకున్న సీఐఎస్ఎఫ్ జవాన్లు మహిళను పట్టుకున్నారు. కాగా.. ఆ మహిళ జెండా ఎగురవేసే వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈసారి హిందూ మహాసభ నాయకురాలు మీరా రాథోడ్ వాటర్ బాటిల్‌లో గంగాజలాన్ని తీసుకెళ్లి సమర్పించి.. అక్కడ శివుని జెండాను ఎగురవేశారు. ఘటనా స్థలంలో మోహరించిన సీఐఎస్ఎఫ్ మహిళా జవాన్లు మీరా రాథోడ్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఇంతకు ముందు కూడా.. ఈ మహిళ తాజ్ మహల్ వద్ద జలాభిషేకం చేయడానికి కన్వర్‌తో వచ్చింది.శనివారం ఉదయం హిందూ మహాసభ మధుర జిల్లా అధ్యక్షుడు వినేష్ చౌదరి, శ్యామ్‌లు తాజ్‌మహల్‌కు చేరుకుని షాజహాన్, ముంతాజ్ సమాధులపై గంగాజలం సమర్పించారు. వెంటనే ఘటనాస్థలికి చేరుకున్న సీఐఎస్ఎఫ్ జవాన్లు యువకులను అదుపులోకి తీసుకున్నారు. ఆ తర్వాత వారిని తాజ్‌గంజ్ పోలీస్ స్టేషన్‌కు



తరలించారు. దీనికి సంబంధించిన వీడియో కూడా సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. హిందూ మహాసభ మధుర జిల్లా అధ్యక్షుడు వినేష్ చౌదరి, శ్యామ్‌లు తాజ్‌మహల్‌లోకి ప్రవేశించేందుకు ముందుగా టిక్కెట్లు కొనుగోలు చేశారు. ఆ తర్వాత పడమటి ద్వారం గుండా లోపలికి వెళ్లారు. యువకులిద్దరూ వాటర్ బాటిళ్లలో గంగా జలం తీసుకెళ్లారు. సమాధి దగ్గరకు రాగానే బాటిల్ లోని గంగా జలాన్ని సమాధులపై పోశారు. అది చూసిన సీఐఎస్ఎఫ్ అధికారులు వారిని పట్టుకున్నారు.

# విజయవాడ దుర్గమ్మ భక్తులకు గుడ్‌న్యూస్.. ఆ రోజున ఉచితంగా!



అమరావతి : ఆంధ్రప్రదేశ్ లోని ప్రముఖ పుణ్యక్షేత్రల్లో విజయవాడ కనకదుర్గమ్మ ఆలయం కూడా ఒకటి. ఇక ఈ ఆలయం ఇంద్రకీలాద్రి కొండపై వెలసి ఉంది. అయితే ఈ పుణ్యక్షేత్రనికి కూడా తరుచు ఎంతోమంది భక్తులు సందర్శిస్తూంటారు.అలాగే ఆ అమ్మవారికి భక్తి శ్రద్ధలతో తమ మొక్కులను తీర్చుకుంటుంటారు.ఇకపోతే విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నవరాత్రోత్సవాలు కానీ, శ్రావణ మాసా పూజలు కానీ చాలా అంగరంగ వైభవంగా జరుపుతారు. అయితే ప్రస్తుతం శ్రావణ మాసం ప్రారంభం కావడంతో.. విజయవాడ లోని దుర్గమ్మను సాక్ష్యత్తు లక్ష్మీ స్వరూపినిగా పూజలు అందుకుంటారనే విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే.. తాజాగా విజయవాడ దుర్గమ్మను ఈనెల 16వ తేదీన వరలక్ష్మీ దేవిగా అలంకరిస్తారని ఆలయ ఈవో తాజాగా పేర్కొన్నారు. అంతేకాకుండా.. దుర్గమ్మ సన్నిధిలో భక్తులు ఉచితంగా ఆ కార్యక్రమాల్లో పాల్గొనవచ్చని ఆలయ ఈవో తెలిపారు. ఆ వివరాల్లోకి వెళ్తే.శ్రావణ మాసం ప్రారంభమైన సందర్భంగా.. విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన ఉన్న దుర్గమ్మను ఈనెల 16వ తేన వరలక్ష్మీ దేవి అమ్మవారుగా అలకంరించనున్నమని ఆలయ ఈవో రామారావు తాజాగా భక్తులకు తెలియజేశారు. అంతేకాకుండా.. ఇంద్రకీలాదిపై వెలసిన దుర్గమ్మ సన్నిధిలో ఈనెల 23న సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహిస్తున్నమని ఇందులో భక్తులు కూడా పాల్గొనవచ్చని తెలిపారు. అలాగే ఈ వ్రతంలో పాల్గొన్న భక్తులు ముందుగా దరఖాస్తులు ఇవ్వాలని ఈవో ఆదేశించారు. ముఖ్యంగా ఈనెల 17 నుంచి 21 వరకు పూర్తి చేసిన దరఖాస్తులను ఆలయంలో అందజేయాలని భక్తులకు సూచించారు. ఒకవేళ ఆలయంలో ఆర్జిత వరలక్ష్మీ వ్రతం కావాలంటే.. ఒక్కో టికెట్ రూ.1500గా నిర్ణయించినట్లు తెలియజేశారు.ఇకపోతే ఈనెల 23న ఉదయం 7 నుంచి 9 గంటల వరకు ఆర్జిత వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహిస్తామని, ఉదయం 10 నుంచి 11.30 గంటల వరకు ఉచిత సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహిస్తారని తెలిపారు. కనుక ఈ విషయాలను భక్తులు గమనించి వ్రత ఆసక్తి కలిగినవారు వెంటనే దరఖాస్తూ చేసుకోవాలని ఈవో తెలిపారు. ఇదిలా ఉంటే.. మరోవైపు విజయవాడ ఆలయంలో ఈనెల 18 నుంచి 20 వరకు పవిత్రోత్సవాలు నిర్వహిస్తున్నారు.. ఈ సందర్భంగా ప్రత్యక్ష, పరోక్ష ఆర్జిత సేవలను నిలిపివేస్తున్నట్లు ఈవో ఓ ప్రకటనలో తెలిపారు. ఈ క్రమంలోనే.. ఈ నెల 17 (శనివారం)న సాయంత్రం 4 గంటలకు ఉదక శాంతిని శాస్త్రోక్తంగా నిర్వహిస్తారని, అలాగే 18 (ఆదివారం)న వేకువజామున 3 గంటలకు సుప్రభాత సేవ, స్నపనాభిషేకం అనంతరం మూలవిరాట్‌తో పాటు ఉపాలయాల్లోని విగ్రహాలకు పవిత్ర ధారణ చేస్తారని ఈవో తెలిపారు.ఇక అదే రోజు ఉదయం 9 గంటలకు క్యూలైన్లో వేచి ఉన్న భక్తులను దర్శనానికి అనుమతి ఉంటుదన్నారు. అలాగే ఈ నెల 19 (సోమవారం)న మూలమంత్ర హవనాలు, వేద పారాయణ నిర్వహిస్తారని, 20 (మంగళవారం)న ఉదయం 8 నుంచి 10గంటల వరకు మండపారాధన, సర్వప్రాయశ్చిత్త శాంతిపౌష్టిక హోమాలను జరుగుతాయని, అయితే అదే రోజు ఉదయం 10.30గంటలకు పూర్ణాహుతితో పవిత్రోత్సవాలు ముగుస్తాయని ఆలయ ఈవో అన్నారు. మరీ, భక్తులకు ఈనెల విజయవాడలో దుర్గమ్మ సన్నిధిలో ఉచితంగా వరలక్ష్మీ వ్రతం చేసుకునే అవకాశం కల్పించటం పై మీ అభిప్రాయాలను కామెంట్స్ రూపంలో తెలియజేయండి.

# డొక్కా సీతమ్మ సరే.. బుడ్డా వెంగళరెడ్డికి గుర్తింపేది..?

అమరావతి : ఏపీలో మధ్యాహ్న భోజన పథకానికి డొక్కా సీతమ్మ పేరు పెట్టడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. గతంలో జగనన్న గోరుముద్దగా ఉన్న పథకానికి పేరు మార్చడంపై సాక్షిలో ఓ ఆసక్తికర కథనం వచ్చింది.ప్రభుత్వాలు మారినప్పుడల్లా పథకాల పేర్లు మారడం సహజం అని, అయితే రాయలసీమను ఎవరూ పట్టించుకోకపోవడం విచిత్రం అని విమర్శిస్తూ ఆ కథనం సాగింది. రాయలసీమలో కరువు వచ్చినప్పుడు ఆస్తుల్ని తెగనమ్మి ప్రజలకు ఆహారం పెట్టిన కడప జిల్లా ఉయ్యాలవాడ గ్రామ వాసి బుడ్డా వెంగళరెడ్డి పేరు ప్రభుత్వానికి ఎందుకు గుర్తురాలేదని ఈ కథనంలో సూటిగా ప్రశ్నించారు.రాష్ట్ర విభజన తర్వాత 2014నుంచి 2019 వరకు ప్రభుత్వ పథకాలకు ఎన్టీఆర్, చంద్రన్న పేర్లు ఉండేవి. ఆ తర్వాత వైసీపీ హయాంలో తిరిగి వైఎస్ఆర్, జగనన్న పేర్లు పెట్టుకున్నారు. 2024లో కూటమి ప్రభుత్వం వచ్చాక తిరిగి పేర్ల మార్పు మొదలైంది. అయితే ఈసారి మిత్రపక్షం జనసేన కోరిక మేరకు డొక్కా సీతమ్మకు ఇతర ప్రముఖుల పేర్లకు ప్రాధాన్యమిచ్చారు. దీంతో అసలు గొడవ మొదలైంది. డొక్కా సీతమ్మకు గుర్తింపు ఇవ్వడం వల్ల ఎవరికీ ఇబ్బంది లేదని, కానీ రాయలసీమ ప్రాంత వాసులకు కూడా గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వానికి లేదా అంటూ సాక్షి నిలదీస్తూ కథనాలిచ్చింది.సాక్షి కథనం ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. కరువు సమయంలో రాయలసీమ ప్రాంత వాసుల ఆకలి తీర్చిన బుడ్డా వెంగళరెడ్డికి కచ్చితంగా



గుర్తింపునివ్వాలంటూ కొందరు స్థానిక నేతలు తమ వాదన వినిపిస్తున్నారు. అదే సమయంలో సోషల్ మీడియా మాత్రం సాక్షిని రివర్స్ లో టార్గెట్ చేసింది. అసలు ఐదేళ్లు జగన్ అధికారంలో ఉన్నప్పుడు బుడ్డా వెంగళరెడ్డి పేరు సాక్షికి ఎందుకు గుర్తు రాలేదని నిలదీస్తున్నారు నెటిజన్లు. జగనన్న గోరు ముద్ద బదులు బుడ్డా వెంగళరెడ్డి పేరు ఆ పథకానికి పెట్టి ఉండొచ్చు కదా అని ప్రశ్నిస్తున్నారు. మరి ఈ లాజిక్ కి వైసీపీ నుంచి, లేదా సాక్షి నుంచి బదులు వస్తుందా..? వచ్చేసారి అధికారంలోకి వస్తే బుడ్డా వెంగళరెడ్డికి గౌరవం ఇస్తామని ఆ పార్టీ నేతలు చెప్పగలరా..? వేచి చూడాలి.

## ఉప ముఖ్యమంత్రి అక్రమాస్తులు మాకు తెలీవా ?, కేంద్ర మంత్రి సవాల్‌తో షాక్



న్యూఢిల్లీ : అన్యాయానికి గురైన వారి ఆస్తులను వరుసగా మింగేస్తున్న ఓ వ్యక్తి నా ఆస్తి గురించి, మా నాన్న ఆస్తుల గురించి మాట్లాడుతున్నాడు, మా గురించి ప్రజలకు తెలుసు, మేము ఎలా కష్టపడ్డాము, ఇన్ని సంవత్సరాలు ప్రజలకు ఎలా సేవ చేశాము అని ప్రజలకే తెలుసు, అయితే పనికిమాలిన రాజకీయాలు చెయ్యడానికి తన మీద, తన తండ్రి మీద నిందలు వేస్తే చూస్తూ ఊరుకోనని కేంద్ర మంత్రి హెచ్ డీ కుమారస్వామి ఉప ముఖ్యమంత్రికి బహిరంగ సభలో వార్నింగ్ ఇచ్చారు. మా గురించి మాట్లాడే ముందు జగన్మాత చాముండేశ్వరి లేదా నోనవినకెరె అజ్జయ్య ముందుకు వచ్చి ప్రమాణం చెయ్యాలని కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే. శివకుమార్ కు కేంద్ర మంత్రి, జేడీఎస్ పార్టీ సీనియర్ నాయకుడు హెచ్ డీ. కుమారస్వామి సవాల్ విసిరారు. మైసూర్ చలో పాదయాత్ర మూడో రోజు మార్గం మధ్యలోని చెన్నపట్టణలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కేంద్ర మంత్రి హెచ్ డీ. కుమారస్వామి మాట్లాడుతూ కర్ణాటక డీసీఎం డీకే శివకుమార్ మీద విరుచుకుపడ్డారు. నీ బుడ్డ బెదిరింపులకు బెదిరిపోవడానికి, నీ అధికారానికి లొంగిపోవడానికి నేను మీ పార్టీ నాయకుడు కాదని హెచ్ డీ. కుమారస్వామి వ్యంగంగా అన్నారు. నా గురించి ఏం బయటపెట్టాలనిపిస్తే అది బయటపెట్టండి. మీ చేతనైంది చేసుకోండి అంటూ కేంద్ర మంత్రి హెచ్ డీ. కుమారస్వామి కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కు సవాలు చేశారు. బెంగళూరులోని సదాశివనగర్‌లో ఐదుగురు వితంతు తల్లులతో వారి ప్లాట్‌ల విక్రయాల అగ్రిమెంట్ కుదుర్చుకుని వారికి పూర్తి సొమ్ము చెల్లించకుండా మోసం చేసింది ఇదే డీకే శివకుమార్ అని కేంద్ర మంత్రి కుమారస్వామి ఆరోపించారు. ముందుగా కాంగ్రెస్ నేత అల్లం వీరభద్రప్ప ప్లాట్ కొనుక్కోవడానికి ఆ తల్లులకు అడ్వాన్స్ ఇస్తాడు. కానీ ఆ కాంగ్రెస్ నాయకుడు పూర్తి మొత్తాన్ని ఆ మహిళలకు చెల్లించలేదని, అప్పుడు డీకే శివకుమార్ జోక్యం చేసుకున్నాడని కుమారస్వామి ఆరోపించారు. తరువాత డీకే. శివకుమార్ మంత్రి అయ్యాక రాత్రిపూట ఆ మహిళలను ఇంటికి పిలిచి వారిని తుపాకీతో బెదిరించి సేల్ అగ్రిమెంట్ కుదుర్చుకున్నాడని, అలాంటి డీకే శివకుమార్ ఇప్పుడు తన తండ్రి, మాజీ ప్రధాని హెచ్ డీ. దేవెగౌడ గురించి మాట్లాడతాడా అని కేంద్ర మంత్రి హెచ్ డీ కుమారస్వామి విరుచుకుపడ్డారు. ఒకరి ఆస్తిని అన్యాయంగా లాక్కోవాలనే నీచమైన నేపథ్యం నుండి వచ్చిన డీకే శివకుమార్ నా గురించి, తన తండ్రి గురించి మాట్లాడుతుంటే నాకే నవ్వు వస్తోందని కేంద్ర మంత్రి హెచ్ డీ. కుమారస్వామి వ్యంగంగా అన్నారు. మీరు ఎంతో నమ్ముకున్న నోనవినకెరె అజ్జయ్య తాతగారి ముందు మనం ఇద్దరం ప్రమాణం చేద్దాం రా, లేదా జగన్మాత చాముండేశ్వరి అమ్మవారి ముందు ప్రమాణం చేద్దాం రా అంటూ కేంద్ర మంత్రి హెచ్ డీ. కుమారస్వామి కర్ణాటక డీసీఎం డీకే శివకుమార్ కు సవాలు చేశారు. అక్రమ ఆస్తుల విషయంలో చర్చించేందుకు విధానసౌధకు రావాలని తనను డీకే శివకుమార్ ఆహ్వానించారని, నేను కూడా విధానసౌధకు వచ్చి చర్చ జరపడానికి సిద్ధంగా ఉన్నానని, అక్రమాస్తుల గురించి అక్కడే చర్చిద్దాం అని హెచ్ డీ. కుమారస్వామి చెప్పారు. ఇప్పుడు అన్న డీకే శివకుమార్, ఆయన తమ్ముడు డీకే. సురేష్ ఏదో ఉద్ధరిద్దామని చెన్నపట్టణకు వచ్చారని, వారి అక్రమాలు ఇక్కడి నుంచి సాగుతున్నాయియని కాబట్టి వాటిని కాపాడుకోవడానికి ఇక్కడి వచ్చారని కేంద్ర మంత్రి హెచ్. డీ కుమారస్వామి ఆరోపించారు. చెన్నపట్టణని కాపాడటానికి మీరు ఇక్కడి రాలేదని ఇక్కడి ప్రజలకు బాగా తెలుసు, ఇక్కడ మట్టికెరె సమీపంలో మీకు క్వారీ గోడౌన్ ఉంది, అక్కడికి ఎన్ని రాళ్లు తెచ్చి ఇక్కడ క్వారి దిబ్బలు పెట్టారు, దానిని ఎక్కడెక్కడికి పంపిస్తున్నారో నాకు తెలియదా? అని డీకే శివకుమార్ ను నిలదీశారు. బహిరంగ సభలో ఆ క్వారీ గోదాముల ఫోటో చూపించిన కేంద్ర మంత్రి కుమారస్వామి దీనికి సమాధానం చెప్పగలరా అని కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే. శివకుమార్ కు సవాలు చేశారు. కేంద్ర మంత్రి హెచ్ డీ. కుమారస్వామి, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ల మధ్య రోజురోజుకు వివాదం ముదురుతోంది.

## పులివెందుల ఎమ్మెల్యేకి సీఎం సెక్యూరిటీ కావాలా? చంద్రబాబు మంత్రి సెటైర్లు..!



అమరావతి : ఏపీలో వైసీపీ అధినేత వైఎస్ జగన్ తన భద్రత తగ్గింపును సవాల్ చేస్తూ హైకోర్టులో నిన్న పిటిషన్ దాఖలు చేశారు. ఇందులో తనకు ఎన్నికల ఫలితాలకు ముందున్న భద్రత పునరుద్ధరించాలని కోరారు. అయితే నిబంధనల ప్రకారం సాధ్యం కాదని తెలిసినా జగన్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయడంపై ప్రభుత్వ వర్గాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఇప్పటికే అధికారులు కూడా జగన్ డిమాండ్ నెరవేర్చడం సాధ్యం కాదని, నిబంధనల ప్రకారమే జగన్ కు భద్రత కల్పిస్తున్నట్లు క్లారిటీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో మంత్రి కొల్లు రవీంద్ర కూడా జగన్ సెక్యూరిటీ పిటిషన్ పై స్పందించారు. తన భద్రత పెంచాలని జగన్ అంటున్నారని, అసలు జగన్ నుంచి భద్రత కావాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని కొల్లు రవీంద్ర తెలిపారు. పులివెందుల ఎమ్మెల్యేకు సీఎం తరహా సెక్యూరిటీ ఉండదని ఆయన గుర్తుచేశారు. సీఎం, ప్రధాని తరహా భద్రత ఉండదని జగన్ తెలుసుకోవాలన్నారు. నిబంధనల ప్రకారమే జగన్ కు భద్రత కల్పిస్తామన్నారు. చంద్రబాబు చేసే అభివృద్ధిని చూసి జగన్ అండ్ కో తట్టుకోలేకపోతోందని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. రెడ్ బుక్ పేరు వింటేనే వైసీపీ నేతలు గజగజ వణికిపోతున్నారన్నారు. పాపాలు చేసిన వారిని దోషులుగా నిలబెట్టేందుకు పోలీసులు సిద్ధంగా ఉన్నారన్నారు. సుపరిపాలన కోసం సీఎం వాట్సాప్ గ్రూప్ పెట్టడాన్ని పేర్ని నాని వక్రీకరిస్తున్నారని ఆయన రాజకీయ ప్రత్యర్థి కూడా అయిన కొల్లు రవీంద్ర ఆక్షేపించారు. ఫలితాలు రాకముందే కౌంటింగ్ కేంద్రం నుంచి వంశీ, కొడాలి నాని పారిపోయారని, వారిని పేర్ని నానినే దాచాడనే అనుమానాలు ఉన్నాయన్నారు.

## సూపర్ సిక్స్‌పై క్లారిటీ.. కూటమి సర్కారు రెడీ..!



అమరావతి : ఎన్నికలకు ముందు టిడిపి అధినేత చంద్రబాబు ప్రకటించిన సూపర్ పిక్స్ పథకాలపై క్లారిటీ వచ్చేసిం ది. ఈ పథకాల్లో ముఖ్యమైన వాటిని అమలు చేయాలని తాజాగా నిర్వహించిన కలెక్టర్ల సమావేశంలో చంద్రబాబు నిర్ణయించారు. ఆర్థికంగా భారం పడని కొన్ని పథకాలను అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగానే ఉందని కలెక్టర్లకు ఆయన తేల్చి చెప్పారు. కలెక్టర్ల సమావేశంలో చూచాయగా చెప్పిన మాటలను బట్టి ఈ నెల నుంచే కనీసం మూడు పథకాలను అమలు చేయాలని చంద్రబాబు భావిస్తున్నారు. వీటిలో ప్రధానంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లను ప్రారంభించనున్నారు. వీటితో పాటుగా ఎన్నికలకు ముందు ఇచ్చిన మరో రెండు కీలకమైన హామీలు నిరుద్యోగ భృతి. నెలకు 1500 రూపాయలు చొప్పున మహిళలకు ఇస్తామన్న ఆడబిడ్డ నిధి. ఈ పథకాలపై కూడా చంద్రబాబు క్లారిటీ ఇచ్చారు. ఈ రెండు పథకాలను సాధ్యమైనంత వేగంగా అమలు చేసే దిశగా అడుగులు వేయాలని భావిస్తున్నట్టు ఆఫ్ ది రికార్డ్ చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో నిరుద్యోగులు ఎంతమంది ఉన్నారు? ప్రస్తుతం వారు ఏం చేస్తున్నారు ఎక్కడెక్కడ ఉన్నారు? అనే విషయాలను తేల్చేందుకు త్వరలోనే సర్వే నిర్వహించాలని చంద్రబాబు నిర్ణయించారు. అలాగే ఆడబిడ్డ నిధిని ఇచ్చేందుకు రాష్ట్రంలో మహిళలు ఎంతమంది ఉన్నారు? వారిలో ఎంతమంది ఉద్యోగాలు చేస్తున్నారు? నెలకు 1500 రూపాయలు అవసరం ఎంతమందికి ఉంది? అనే విషయాలను కూడా తేల్చే విధంగా మరో సర్వే చేయాలని నిర్ణయించుకున్నట్టు చంద్రబాబు చెప్పారు. సూపర్ సిక్స్ పథకాల్లో ఈ రెండు అత్యంత కీలకం. పైగా వ్యక్తిగతంగా ప్రజలకు మేలు చేకూర్చే పథకాలు. అలాగే దీపం పథకం కింద మహిళలకు ఏటా మూడు సిలిండర్లను ఇస్తామని ఎన్నికల సమయంలో చంద్రబాబు హామీ ఇచ్చారు. దీనిని అమలు చేసేందుకు కూడా సంసిద్ధంగానే ఉన్నామని చెప్పారు. రాష్ట్రంలో దీపం పథకం కింద ఎన్ని గ్యాస్ సిలిండర్లు వినియోగం అవుతాయో లెక్క తేల్చాలని కలెక్టర్లకు ఆయన ఆదేశించారు. దీనిని బట్టి సూపర్ 6పై చంద్రబాబు స్పష్టంగా ఉన్నారని అమలు చేసేందుకు ఇబ్బంది లేదని భావిస్తున్నట్టు స్పష్టమవుతుంది. అయితే ఎలా చూసుకున్నా మరో రెండు మూడు మాసాలు మాత్రం ఎదురు చూడక తప్పదు.

## కోటి మంది హిందువులు భారత్‌కు వచ్చే చాన్స్.. బీజేపీ నేత సువేంధు అధికారి



అమరావతి : బంగ్లాదేశ్‌లో కొనసాగుతున్న సంక్షోభం నేపథ్యంలో బీజేపీ నేత సువేంధు అధికారి కీలక వ్యాఖ్యలు చేశారు. రాబోయే రెండు మూడు రోజుల్లో బంగ్లాదేశ్ నుంచి పశ్చిమ బెంగాల్‌కు కోటి మంది హిందువులు వచ్చే అవకాశం ఉందని అంచనా వేశారు. సీఎం మమతా బెనర్జీ ఇందుకు సన్నాహాలు చేయాలని తెలిపారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. 'బంగ్లాదేశ్‌లో హిందూ మైనారిటీలు హత్యకు గురవుతున్నారు. రంగ్‌పూర్‌లో కౌన్సిలర్‌ను చంపేశారు. సిరాజ్‌గంజ్‌లో 13 మంది పోలీసులు మరణించగా.. వారిలో తొమ్మిది మంది హిందువులు ఉన్నారు. కాబట్టి మరికొన్ని రోజుల్లో పరిస్థితులు మెరుగుపడకపోతే.. కోటి మంది హిందువులు భారత్‌కు వస్తారు' అని వ్యాఖ్యానించారు. సీఏఏలో పేర్కొన్నట్టుగా మత పరమైన హింసకు గురైన హిందువులకు మన దేశం ఆశ్రయం కల్పిస్తుందని గుర్తుచేశారు.

## పశువుల పాకలో మూడు పిల్లలకు జన్మనిచ్చిన చిరుత



బల్లార్ష: ఓ చిరుత జనావాసాల్లోకి వచ్చి మూడు పిల్లలకు జన్మనిచ్చిన ఘటన మహారాష్ట్రలోని చంద్రపూర్ జిల్లా నాగభీడ్ తాలూకా బాలాపూర్(ఖుర్ద్)లో సోమవారం వెలుగులోకి వచ్చింది. వారం రోజులుగా ఓ చిరుత ఈ ప్రాంతంలో సంచరిస్తూ ఆరుగురు వ్యక్తులపై దాడిచేయగా.. ఒకరు మృతిచెందారు. పలు జంతువులపైనా దాడిచేసి హతమార్చింది. బాలాపూర్ గ్రామ పొలిమేరలో రైతు డిమ్‌దేవ్ సలోటేకు చెందిన పశువుల పాక ఉంది. సోమవారం ఉదయం ఈ పాకలోంచి చిరుత బయటకు రావడాన్ని గ్రామస్థులు పరిశీలించి అక్కడకు వెళ్లి చూడగా మూడు చిరుత కూనలు కనిపించాయి. వెంటనే వారు అటవీ అధికారులకు సమాచారమిచ్చారు.

## తిండి పెట్టకుండా చంపేద్దాం సర్.. నేతన్యాహుకి ఆర్థిక మంత్రి సలహా



న్యూఢిల్లీ : ఇజ్రాయెల్ గాజా మధ్య జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో హమాస్ ఉగ్రవాదుల వద్ద ఉన్న తమ ప్రజలను కాపాడుకునేందుకు ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమన్ నేతన్యాహు కృషి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇజ్రాయెల్ ఆర్థిక మంత్రి బిజాలెల్ స్మోట్రిచ్.. నెతన్యాహుకి ఇచ్చిన సలహా వైరల్‌గా మారింది. గాజాలో ఉన్న 2 మిలియన్ ప్రజలకు తిండి పెట్టకుండా చంపేస్తే.. హమాస్ వారంతట వారే ఇజ్రాయెల్ బందీలను వదిలిపెడతారని సలహా ఇచ్చారు. ఈ పని చేసేందుకు అంతర్జాతీయ కమ్యూనిటీ ఎటూ ఒప్పుకోదని.. గాజాకు సాయం చేయడం ద్వారా హమాస్ కేవలం కొద్ది మంది ఇజ్రాయెల్ వాసులనే విడిచిపెడతారని బిజాలెల్ ఆగ్రహం వ్యక్తం చేసారు. వారితో ముచ్చట్లు పెడతూ సమయానికి తిండి పెడుతుంటే పరిస్థితి ఇలాగే కొనసాగుతుందని.. తిండి పెట్టకుండా కడుపు మాడిస్తే వారే ఇజ్రాయెల్ బందీలను వదిలేస్తారని బిజాలెల్ నేతన్యాహుకు వివరించారు. హమాస్‌తో ఒప్పందాలు చేసుకుంటూ కూర్చుంటే వారి ముందు ఇజ్రాయెల్ పరువు పోతుందని.. దాని వల్ల బలపడేది హమాసే అని అంటున్నారు. నవంబర్ 2023లో ఇలాగే ఇజ్రాయెల్ హమాస్‌తో ఒప్పందం కుదుర్చుకుందని కానీ అప్పుడు పరిస్థితుల్లో ఒప్పందం చేసుకోవడానికి ఒప్పుకోక తప్పలేదని.. ఇక ఇప్పుడు కూడా ఈ ఒప్పందాలు చేసుకుంటూ కూర్చుంటే ఇజ్రాయెల్‌పై ఉమ్మేస్తారని బీజాలెల్ ఆవేదన వ్యక్తం చేసారు. గతేడాది అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌లో జరుగుతున్న ఓ పబ్లిక్ ఫెస్టివల్‌లోకి హమాస్ ఉగ్రవాదులు చొరబడి వేలాది మంది ఇజ్రాయెల్ వాసులను బందీలుగా చేసుకున్నారు. తమ డిమాండ్లను పరిశీలించాలంటూ యుద్ధ వాతావరణం సృష్టించారు. అప్పటి నుంచి ఇజ్రాయెల్ హమాస్ అంతు చూసేందుకు పాలెస్తీనాలోని గాజాపై మెరుపు దాడులు చేస్తూనే ఉంది. అక్టోబర్ 7 నుంచి ఇప్పటివరకు 39,550 పాలెస్తీనా వాసులు చనిపోయారని వారిలో సామాన్య ప్రజలతో పాటు ఆర్మీ సిబ్బంది కూడా ఉన్నారని గాజా ఆరోగ్య శాఖ వెల్లడించింది.

## అందనంత ఎత్తుకు ఎదిగి.. అనూహ్యంగా పదవీచ్యుతురాలై!



ఢాకా: బంగ్లాదేశ్ రాజకీయాల్లో షేక్ హసీనాది చెరగని పాత్ర. ఏళ్లపాటు సైనిక పాలనలో నలిగిన దేశానికి ఆమె స్థిరత్వం తీసుకొచ్చారు. తన పాలనతో ప్రగతి రథాన్ని పట్టాలెక్కించారు. రాజకీయ ప్రత్యర్థులను దాదాపు నిస్సహాయులుగా మార్చేసి.. 'ఉక్కు మహిళ' అంటూ మద్దతుదారులతో ప్రశంసలందుకున్నారు. అలాంటి హసీనా– తాజాగా అనూహ్య పరిస్థితుల్లో ప్రధాని పీఠం నుంచి వైదొలిగి, దేశం వీడారు!

**తల్లిదండ్రులను కోల్పోయి..:** బంగ్లాదేశ్ వ్యవస్థాపకుడు షేక్ ముజిబుర్ రెహమాన్ కుమార్తె హసీనా. 1947 సెప్టెంబరులో ఆమె జన్మించారు. 1960ల చివర్లో ఢాకా విశ్వవిద్యాలయంలో చదువుతున్నప్పటి నుంచే రాజకీయాల్లో క్రియాశీలకంగా పనిచేయడం ప్రారంభించారు. 1971లో పాక్ నుంచి బంగ్లాదేశ్‌కు స్వాతంత్ర్యం సిద్ధించింది. హసీనా తండ్రి దేశాధ్యక్షుడిగా, తర్వాత ప్రధానిగా కూడా పనిచేశారు. 1975 ఆగస్టులో ముజిబుర్, ఆయన భార్య, ఆ దంపతుల ముగ్గురు కుమారులు వారి ఇంట్లోనే మిలిటరీ అధికారుల చేతుల్లో దారుణ హత్యకు గురయ్యారు. అప్పటికి ముజిబుర్ దంపతుల సంతానంలో మిగిలింది హసీనా, ఆమె చెల్లి షేక్ రెహానా మాత్రమే. తమ ఇంట్లో హత్యాకాండ చోటుచేసుకున్నరోజు విదేశాల్లో ఉండటంతో వారిద్దరూ ప్రాణాలు దక్కించుకోగలిగారు.

**భారత్‌లో ఆరేళ్లు :** తల్లిదండ్రులు, సోదరులు హత్యకు గురయ్యాక హసీనా బంగ్లాదేశ్‌ను వీడారు. ఆరేళ్లపాటు భారత్‌లో ప్రవాస జీవితం గడిపారు. తండ్రి స్థాపించిన అవామీలీగ్ అధినాయకురాలిగా ఎన్నికయ్యాక 1981లో స్వదేశానికి తిరిగొచ్చారు. అప్పటికి సైనిక పాలనలో మగ్గుతున్న బంగ్లాదేశ్‌లో ప్రజాస్వామ్యం కోసం గళమెత్తారు. ఫలితంగా పలుమార్లు గృహనిర్బంధానికి గురయ్యారు. 1991 ఎన్నికల్లో ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మెజార్టీని అవామీలీగ్ సాధించలేకపోయింది.

**తిరుగులేని నేతగా ఎదిగి..:** 1996 ఎన్నికల్లో అవామీలీగ్ విజయంతో హసీనా తొలిసారి ప్రధాని పీఠమెక్కారు. కానీ ఐదేళ్లు తిరిగేసరికి పదవి కోల్పోయారు. అయితే 2008 ఎన్నికల్లో అఖండ మెజార్టీతో తిరిగి అధికారం దక్కించుకున్న హసీనాకు ఆ తర్వాత తిరుగే లేకుండాపోయింది. అప్పటినుంచీ దేశంలో ఆమెదే అప్రతిహత పాలన! 1971 నాటి యుద్ధనేరాలపై హసీనా ఓ ట్రైబ్యునల్‌ను ఏర్పాటుచేశారు. విపక్ష పార్టీలకు చెందిన పలువురు నేతలను ట్రైబ్యునల్ దోషులుగా తేల్చింది. ఫలితంగా హింస చోటుచేసుకుంది. బీఎన్‌పీ కీలక మిత్రపక్షమైన జమాత్–ఎ–ఇస్లామీ ఎన్నికల్లో పాల్గొనకుండా 2013లో నిషేధం విధించారు. మరోవైపు– అవినీతి ఆరోపణలపై ఖలీదా జియాకు 17 ఏళ్ల జైలుశిక్ష పడింది. 2014 ఎన్నికలను బాయ్‌కాట్ చేసిన బీఎన్‌పీ.. 2018లో తిరిగి బరిలో దిగింది. ఆ రెండుసార్లూ విజయం అవామీలీగ్‌నే వరించింది. ఈ ఏడాది జనవరిలో జరిగిన ఎన్నికల్లో బీఎన్‌పీ, దాని మిత్రపక్షాలు ఎన్నికలను బాయ్‌కాట్ చేశాయి. హసీనా వరుసగా నాలుగోసారి, మొత్తంగా ఐదోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు.

**నియంత అంటూ విమర్శలు :** హసీనాపై విమర్శలూ తక్కువేం కాదు. రాజకీయ ప్రత్యర్థులు ఆమెను నియంతగా అభివర్ణిస్తుంటారు. ఆమె పాలనలో అవినీతి రాజ్యమేలుతోందంటూ అనేకసార్లు విమర్శలు గుప్పించారు. హసీనా భర్త అణు శాస్త్రవేత్త. ఆయన 2009లో మరణించారు. ఆ దంపతులకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. హసీనాపై పలుమార్లు హత్యాయత్నాలు జరిగాయి. అత్యధిక కాలం ఓ దేశానికి ప్రభుత్వాధినేతగా కొనసాగిన మహిళా నేతల్లో ఒకరిగా హసీనా పేరుగాంచారు.

**కోటా తెచ్చిన తంటా :** 1971లో బంగ్లాదేశ్ విమోచన యుద్ధంలో పోరాడినవారి కుటుంబసభ్యులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో 30% రిజర్వేషన్ పునరుద్ధరణ జరగడం ప్రస్తుతం హసీనా కొంపముంచింది! అవామీలీగ్ మద్దతుదారులకు ప్రయోజనం కల్పించేలా ఆ రిజర్వేషన్ ఉందని ఆందోళనలు వ్యక్తమయ్యాయి. సంబంధిత కోటాను ఉపసంహరించుకోవాలంటూ విద్యార్థులు ఉద్యమబాట పట్టారు. శాంతియుతంగా మొదలైన నిరసనలు తర్వాత హింసాత్మకంగా మారాయి. వందలమంది ప్రాణాలు కోల్పోయారు. సుప్రీంకోర్టు జోక్యం చేసుకొని రిజర్వేషన్లను కుదించాలని ఆదేశించింది. అందుకు హసీనా సర్కారు అంగీకరించింది. తాజాగా మళ్లీ ఘర్షణలు చెలరేగడంతో హసీనా పదవి నుంచి దిగిపోక తప్పలేదు.

## "ఏ ప్రతిపాదికన ముస్లింలకు ఓబీసీ కోటా కేటాయించారు" బెంగాల్ కు సుప్రీంకోర్టు ప్రశ్న



న్యూఢిల్లీ : బెంగాల్‌లోని 77 ముస్లిం కులాలకు ఓబీసీ రిజర్వే షన్లు కల్పించే నిర్ణయంపై సుప్రీంకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని స్పందన కోరింది. మమత ప్రభుత్వ నిర్ణయంపై హైకోర్టు స్టే విధించింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఏ ప్రాతిపది కన రాష్ట్ర ప్రభుత్వం 77 కులాలకు ఓబీసీ హెూదా కల్పించిందని అత్యున్నత న్యాయస్థానం టీఎంసీ సర్కారును ప్రశ్నిం చింది. మే నెలలోనే కలకత్తా హైకోర్టు ఈ రిజర్వేషన్ చట్టవిరుద్ధమని ప్రకటిం చిన విషయం తెలిసిందే. ఈ కేసు విచారణ సందర్భంగా సుప్రీం కోర్టులో ఆసక్తికర చర్చ జరిగింది. హైకోర్టు వ్యాఖ్యలపై రాష్ట్ర ప్రభు త్వం అభ్యంతరం వ్యక్తం చేసింది. బెంగాల్ ప్రభుత్వ న్యాయవాది హైకోర్టు తీర్పుపై కీలక వ్యాఖ్యలు చేశారు. వాదనల సమయంలో.. ప్రభుత్వం హైకోర్టు స్వయంగా రాష్ట్రాన్ని నడపాలనుకుంటున్నదా అని ప్రభుత్వ న్యాయవాది సుప్రీంకోర్టును ప్రశ్నించారు. ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ వ్యాజ్యాన్ని విచారించింది. ఈ సందర్భంగా బెంగాల్ ప్రభుత్వం తరఫు న్యాయవాది ఇందిరా జైసింగ్ మాట్లాడుతూ.. హైకోర్టు తన పరిధిని దాటి నిర్ణయాన్ని ఇచ్చిందని వ్యాఖ్యానించారు. రాజకీయ ప్రయోజనాల కోసం ముస్లిం సమాజాన్ని ఒక వస్తువుగా ఉపయోగించుకుంటున్నారని హైకోర్టు పేర్కొంది. దీనిపై బెంగాల్ ప్రభుత్వ న్యాయవాది అభ్యంతరం వ్యక్తం చేస్తూ.. దీనిపై జోక్యం చేసుకోవాలని సుప్రీంకోర్టును ఆశ్రయించారు. బెంగాల్ ప్రభుత్వం, 'ఇలా ఎందుకు జరుగుతోంది? వారు ముస్లింలు కాబట్టే? ఇది మతానికి సంబంధించిన అంశమని అంటున్నారు. ఇది పూర్తిగా తప్పు. ముస్లింలు కాబట్టే వారికి రిజర్వేషన్లు కల్పించరని చెబుతు న్నారు. అన్ని సంఘాలను పరిగణనలోకి తీసుకున్నాం. మండల్ కమిషన్ సిఫార్సుల మేరకు చర్యలు తీసుకున్నాం."అని వివరించారు.

# Elephant Rescued After Extensive Operation in Guwahati

On July 20, 2024, a wild elephant, displaced by rising Brahmaputra River waters, was first spotted at Chandrapur Beat in the Guwahati Range.The elephant, which had traveled from upstream areas, made its way to the Chapori region via the river's current. After spending a day in Chandrapur, it moved to Ramsing Chapori and remained there for four days. On July 24, it ventured into the Nilachal Hills and was subsequently spotted in Bongsi Bagan area on July 26, causing minor damage before retreating into the Kamakhya Colony jungle.A joint team comprising personnel from the Guwahati Range, South Guwahati Range, Protection Squad Range, Amchang Wildlife Range, Deepor Beel Range, and local police, led by Pranjal Baruah, and under the guidance of District Administration officials, including Jiwan K. Goswami, ADC, undertook efforts to monitor and manage the elephant's movements to ensure the safety of both the animal and local residents.Attempts to sedate the elephant on July 27, 29, and 31 were unsuccessful due to challenging ter-



rain and poor road access. By August 4, the combined forest and police teams managed to contain the elephant in the Kalipur area. After ten hours of dedicated effort on August 4, the elephant was successfully tranquilized by the Assam State Zoo rescue team, led by FVO Dr. Pranab Das, and rescued from Kalipur at around 3 am on August 5, 2024. The operation concluded by 7 am, with the elephant being transported to Rani RF in Kamrup East Division for release. No major injuries were reported.The rescue operation involved two Kumki elephants and a special Anti-Depredation Team, including officers such as Puspadhar Buragohain, AFS, ACF Manuranjan Barman, AFS, Pranjal Baruah, AFS Range Officer Guwahati, Mukut Malakar, BO Fatasil Beat, and others. The operation was led by Rohini Ballave Saikia, IFS, DFO Kamrup East, with guidance from Sri Kaushik Barua, member of the IUCN Asian Elephant Specialist Group and Founder of the Assam Elephant Foundation.

# All About Srisailam's Famous Sri Bhramaramba Mallikarjuna Temple



As per beliefs, the Pandavas of the Mahabharata came to Srisailam, near Kurnool during their exile and decided to install a Shiva linga in this region after visiting the Srisailam Mallikarjuna temple (Sri Bhramaramba Mallikarjuna Temple).Dharmaraja Yudhishthira ordered his younger brother Bhima to bring a Shiva linga from the holy place of Kashi.As Bhima failed to fetch the idol, a rectangular neem log was installed at the confluence of Krishna and Tungabhadra with other tributaries. The Shiva linga was named Sangameshwara as the word Sangama denotes the place where the rivers meet. The idol brought by Bhima later found a place a kilometre away.The temple was submerged after the construction of Srisallam Dam in 1980. This temple was not relocated like many other temples in this place. So the temple was submerged by the water of Srisailam Dam. It remained submerged for twenty years and resurfaced only in 2003.Devotees are allowed to visit the places where the temple remains open for 40 to 50 days every year. Since the temple is surrounded by water, the devotees are brought to the temple by boats. Many devotional programs and poojas are conducted for the Shiva Linga in the temple.

Here are some facts about the famous Sangameshwara Temple

- The Sangaeshwara Temple was constructed in 740 AD by a ruler from the Chalukya family named Pulakesi II at this place.
- The temple has 12 large pillars in the hall followed by the sanctum. There is a cross-way for pradakshinas around the sanctum.
- There is a relief of the great Nagaraja on the ceiling as seen in other Chalukya temples.
- The pillars in the hall have beautifully carved images of Lord Vishnu, Brahma and Kumaraswamy.
- The outer walls of the front face have carvings of Ardhanariswara and Ganapathi. The door has images of Yamuna and Ganapathi.
- The outer walls of the sides are beautifully carved with Lord Shiva killing the demon Harihara, Manmadha, Yama and Shiva with 18 hands.

Sangameshwar Temple is located near the coast of Machummarri village in Kurnool district. This temple is built at a place where the tributaries Krishna, Tunga, Bhadra, Bhavanasi, Veni, Bheemarathi and Mahapharani rivers converge. Other Attractions Near Sangameshwara Temple Srisailam Dam and Reservoir constructed on the border of Mahabubnagar and Kurnool districts is one of the most beautiful tourist attractions near Sangameshwara Temple.Sangameshwara Temple is open for 40 to 50 days in April and May. From the shore, one can visit the temple by boat. There are many buses operated by the government to reach Pagidyala. There are also many trains to Kurnool railway station from different cities. Folk have to stay in Guntur or Vijayawada as there are no hotels near the village of Machummari.Catch the latest developments on Bangladesh Unrest And Sheikh Hasina with our live blog.

# Ayodhya rape victim is out of danger, says Child Welfare member




Ayodhya,: Child Welfare member Kavita Mishra, on Monday spoke to the media about the health of the Uttar Pradesh rape survivor and said, "When the victim was admitted, her condition was very critical, but now she is significantly better and is able to eat and drink.""The necessary procedures and guidelines have been provided for her treatment, and they are being followed to ensure she receives proper care," Kavita said.She added, "I don't know where she has been referred but I am sure that she will get proper treatment."In an incident that sparked widespread outrage two and a half months ago, Samajwadi Party leader Moin Khan and his servant Raju offered a job to a 12-year-old girl in their bakery and allegedly raped her. They also recorded the misdeed. The case came to light when the girl complained of stomach ache to her family. Upon investigation, she was found to be pregnant.On August 4, Moin Khan was arrested. He has a long history of criminal activities. However, the political influence he wielded in the area deterred the administration and the law enforcement authorities from acting against him.Meanwhile, the district administration of Ayodhya on Saturday demolished the bakery of Moin Khan after the Food Safety Department officials raided the bakery. Soon after this, the political slugfest between the Samajwadi Party and the Bharatiya Janata Party intensified.Chief Minister Yogi Adityanath also raised the issue in the assembly and asked why no action has been taken against the SP leader till now. He also arranged financial aid of Rs 5 lakh for the victim.BJP MP from New Delhi, Bansuri Swaraj while talking to IANS said, " What happened to a 12-year-old girl is disgraceful. I am shocked that the MP from Ayodhya claims to know nothing about this incident. The statements from Samajwadi Party leaders are also weird."

# Mohanlal, Major Ravi trolled for allegedly 'misusing' army uniform, director clarifies

Wayanad : Amidst the rescue, search operations underway at the landslide-hit Wayanad that killed more than 380 people, an unusual controversy raged in the social media after actor Mohanlal and director Major Ravi, a former army officer visited the region to assess the rescue and search operations.A complaint was filed against Major Ravi by a retired officer RA Arun who stated in the complaint letter that Major Ravi's action violated Defense Service Regulations and has posed safety implications.The complaint comes after a selfie photo shared by Major Ravi along with Mohanlal in the frame being trolled in social media. Following the photo being shared widely, a formal complaint was filed against Major Ravi for allegedly misusing the uniform during the visit to the disaster-affected area in Wayanad.RA Arun, the retired army officer filed the complaint with state, central government and also to the defense minister.It was on July 3rd that actor Mohan Lal, also a Lieuten-



ant General, working under the territorial army along with former army officer and director Major Ravi visited Mundakkai, Chooral Mala and the other adjacent areas which was badly affected by the landslides on July 30. During the visit they met the army unit chief's and the chief of the NDRF and travelled through the entire area where the landslide destroyed houses and other settlements and thus washing away two villages - Mundakkai and Chooral Mala.A section of netizens criticized actor Mohanlal for alleged 'show off' and said that the actor along with the director was trying for 'mileage' in the disaster-affected areas in Wayanad. While a large section of social media users termed it unfair of targeting Mohanlal as the actors presence will encourage more people to join the relief work, a section of netizens made harsh comments against the actor.Meanwhile director Major Ravi reacted to the controversy and termed it unnecessary and downplayed the criticisms."Why should an actor like Mohanlal do a show-off in the uniform. His presence will be a relief and bring a sigh of happiness for the youngsters who look up to him. Even if he walks like a normal person, there will be lakhs of followers for him. There are a section of people in social media who have a dangerous and poisonous mindset who likes to create such fissures and unnecessary controversy in social media. Sadly, a large section of Malayalee’s fall under this category", said Major Ravi.“Mohanlal is not a person who reacts for such issues. He is a person with a positive vibe and don’t expect him to react to such allegations”, clarified Major Ravi.

# West Bengal assembly passes resolution under rule 185 against "attempt to divide state in modified mode"

Kolkata (West Bengal) [India]: With regard to the Centre's reported move to include North Bengal in the northeast council, the West Bengallegislative assembly unanimously adopted a resolution against any kind of division of the state on Monday, the last day of the monsoon sessionThe two-line resolution read, "We will protect any kind of division of the State at any cost."In the assembly during her speech on the resolution, West Bengal Chief Minister Mamata Banerjee said, "We will not allow the partition of West Bengal."Earlier Parliamentary Affairs Minister Sovandeb Chattopadhyay including Minister Aroop Biswas, Dr Shashi Panja, Biplab Mitra etc. laid the motion under rule 185 regarding an attempt to divide Bengal.The BJP MLAs started protesting on the language of the motion that mentioned that the minister of state in the Modi govt wanted to include North Bengal in the northeast council implying a veiled approach to separate North Bengal from the rest of the state.Leader of the opposition Subhendu Adhikari made it clear that the approach of the minister of state (Sukanta Majumdar) was to get a portion of the fund allocated for the northeastern states.LoP Subhendu Adhikari said, "The central government has allocated 10 per cent of the budget for the development of the seven states of the northeast. If North Bengal is included in the northeast council then we can get the portion of this budget. There is no hidden interest of dividing the state."The LoP proposed then said that if the ruling party keeps the resolution simple and mentions only the resolution against the division of Bengal then the BJP will be giving full support. "We are against any kind of division of the state," he said.Responding to the proposal of the LoP, CM Mamata Banerjee appealed to speaker Biman Banerjee to replace the earlier resolution with two two-liner that will clearly mention that all the MLAs are against any kind of division of the state."I support united Bengal that's why I welcome LoP's proposal and wish to add his line 'Development of united Bengal' in the second line in the resolution of no division of Bengal," she said.Further, she added that she felt that if the state is strong, the center is strong.CM Mamata Banerjee said, "Both are important for each. That's why I joined the Niti Aayog meeting. If they had given me some time there I would have shared the development issues of Bengal. If all states get full funding then why is not Bengal getting funds? I always favour of United India. Hindus, Muslims, Sikhs and Christians all are living here to-



gether. Northeast Council is only for eight sister states. Sikkim is part of that. Bangal is not the gateway of the great North region. Don't forget Bengal is also the gateway to the southern region. Just because of some interest don't divide Bengal into pieces."Rashtriya Secular Majlis Party (RSMP) MLA MD Nawsad Siddiqui in favour of united Bengal said, "We never support the division of Bengal. Some of them favour division. They said about Union Territory and separate North Bengal. "Chandrima Bhattacharya minister of West Bengal said this is a shameful thought of the BJP who wish to divide Bengal."RS member of BJP Anant Maharaj gave a statement related to greater Coochbehar which indicates he supported his minister Sukanta Majum dar's thought of an indirect Bengal divide. Actually BJP supports and wish to divide Bengal into pieces," she said.

# Casual Look in Foreign City!



Roja, the former MLA from Nagari, has taken a break from her political career for a foreign trip. Known for her dynamic presence in the political arena, Roja has been spotted casually roaming a foreign city in relaxed attire, a stark contrast to her usual formal appearance.The latest pictures of her vacation have quickly gained traction on social media, captivating her followers and the general public alike.In the photos, Roja appears to be thoroughly enjoying her time abroad, exploring the city's attractions and immersing herself in the local culture. Her casual wear and carefree demeanor have sparked conversations online, with many appreciating her ability to balance a demanding political career with personal relaxation. The images show a different side of the former MLA, who is often seen in more serious and professional settings.Roja's decision to take this trip comes after a highly successful period in her political journey. From 2019 to 2024, she enjoyed the best phase of her career as a member of the Yuvajana Sramika Rythu Congress Party (YCP), which was in power. During this time, she was appointed to a cabinet rank position, further establishing her influence and leadership within the party. Her contributions were significant, and her role was pivotal in various political and social initiatives.As Roja takes this well-deserved break, her supporters and colleagues continue to express their admiration and support. The trending photos serve as a reminder of her multifaceted personality and the importance of self-care, even for those in demanding public roles. The political community and her fans eagerly await her return, hoping she comes back rejuvenated and ready to continue her impactful work.

# US woman found in Maha forest tells police she had chained herself to tree

Mumbai: The 50-year-old American woman found tied to a tree with an iron chain in a forest in Maharas htra's Sindhudurg district has now told police she had shackled herself and no one else was involved in the incident, an official said on Monday. The official cited the woman's mental health conditions for her act of self-harm.The woman, said to be battling with mental health issues, appeared emaciated when a shepherd heard her cries in the forest where she was found tied to a tree with an iron chain on July 27 and alerted the local police, an incident that had caused an uproar and attracted wide media attention. She was rescued by the police and taken to hospital.US woman found chained to tree in Sindhudurg forest visited Mumbai in June: PoliceThe Sindhu durg police recorded the woman's statement on Saturday (Aug 3) during which she said she brought three locks and iron



chains and used one of the locks and chains to tie herself to a tree in a forest near Sonurli village in the coastal district, around 460km from Mumbai, the official said.The police had recovered a pair of keys used to lock the iron chain a few metres away from the spot where she was found. It was still unclear for how many days she was tied to the tree, he said.In the statement, the American woman also told the police she does not have a husband, the official said.During investigation, the police came to know her mother resides in the US, but so far nobody from the family has contacted them, he said.Meanwhile, the woman was brought to Regional Mental Hospital in Ratnagiri where she is being treated at the psychiatric department, he said.Sometimes the woman experiences hallucinations and during one such moment she must have said that her former husband had tied her to the tree, said the official.After the American woman was rescued, the police had recovered a note from her bag in which she had mentioned that her "former husband" had tied her to the tree. Based on the note, the police had registered an attempt to murder case against her former husband without naming him and launched a search for him.The police had recovered a photocopy of her US passport and an Aadhaar card with a Tamil Nadu address. A copy of her expired visa was also found in her possession.

# Centre planning to deregister 400 companies in next three months

NEW DELHI: A recent report has claimed that the Narendra Modi government has decided to take strong action against several Chinese companies that siphon money illegally from India.According to the report, the central government has decided to deregister 400 Chinese companies operating across 17 states in the country in the next three months. It is alleged that these companies are operating illegally in India and laundering black money. Although most of these companies are headed by Indians, the money is invested in China. These include loan apps, online job companies, etc. According to sources close to the central government, it has been found that some of these companies are diverting money and are involved in financial frauds.The Ministry of Corporate Affairs (MCA) has already launched an investigation against around 40 Chinese companies that manufacture mobile screens and batteries. Around 600 Chinese companies are being closely monitored by the Centre. Among these, 300 to 400 companies are involved in suspicious activities. Although many companies have appointed Indian directors, the money transactions take place in China. Even the bank accounts of most of these companies are in China.Another important finding is that these companies operating in India do not record or report financial transaction data to the authorities. The central government has observed the rapid growth of digital lending companies in recent years. Many companies undertake money transactions in India without even complying with the Reserve Bank of India's standards. This is not the first time the central government is planning to ban Chinese companies and apps in the country.

# C-130 Aircraft Spotted 10 Km From Indian Border With Bangladesh



New Delhi Indian security agencies are monitoring a C-130 aircraft with call sign AJAX1431 since 10 km from Indian border with Bangladesh and it is heading towards Delhi.It is believed that Sheikh Hasina and some members of her entourage are on this plane, say the reports.The C-130 aircraft is expected to reach around 1700-1715 hours at a runway in New Delhi. The Bangladesh Air Force plane has crossed Patna and reached near UP-Bihar border. Top security brass monitoring the situation very closely. All radars active and keeping a close watch on it, say the sources.In the latest developments, in Bangladesh, Prime Minister Sheikh Hasina resigned from her post on Monday while several local media outlets reported that protesters had breached Ganabhaban, her official residence. Protesters succeeded in opening the gates of the Ganabhaban and entered the compound of the prime minister's residence around 3:00 pm today, according to a report by Bangladesh's The Daily Star.Bangladesh Prime Minister Hasina left from Bangabhaban, the official residence and principal workplace of the president of Bangladesh, at around 2:30pm on Monday on a military helicopter, accompanied by her younger sister, Sheikh Rehana for a "safer place." reported Bangladesh media as quoted .According to some sources, Bangladesh PM Hasina Resigns has arrived in Patna, Bihar.Considering the law and order situation in Bangladesh, the Border Security Force (BSF) has issued a high alert along the India-Bangladesh border. The BSF Director-General has arrived in Kolkata, according to a senior BSF official.




Dolby ATMOS




# దేవర సెకండ్ సింగిల్.. కాపీ ట్రోలింగ్ మొదలైందిగా..

దేవర నుంచి సెకండ్ సింగిల్ చుట్టమల్లే అనే సాంగ్ ను నిన్న విడుదల చేసిన విషయం తెలిసిందే. రొమాంటిక్ గా హీరోయిన్ పాయింట్ ఆఫ్ వ్యూలో సాగే ఈ పాటకి ఓ వర్గం ఫ్యాన్స్ నుంచి అద్భుతమైన ఆదరణ లభిస్తోంది. చాలా కాలం తర్వాత ఓ మంచి విరహగీతాన్ని వింటున్నామని మరికొందరు సంగీత ప్రియులు అంటున్నారు. తెలుగులోనే ఇప్పటి వరకు ఈ సాంగ్ ని కోటిమందికి పైగా వీక్షించారు.అయితే ఒక వర్గం దీనిని కాపీ క్యాట్ సాంగ్ అంటూ సోషల్ మీడియాలో ట్రోల్ చేయడం మొదలెట్టారు. అనిరుద్ కూడా వేరొక సాంగ్ ట్యూన్స్ లేపేస్తున్నాడని కామెంట్స్ చేస్తున్నారు. దేవర పాటకి సంబందించిన ఒరిజినల్ ట్యూన్ శ్రీలంకకి చెందిన ప్రైవేట్ ఆల్బమ్ సాంగ్ నుంచి కాపీ చేశారని ట్రోల్ చేస్తున్నారు. 'మనికే మగే హీతే' అనే ఆ పాటను దేవర పాటకు జత చేసి అచ్చం ఒకే తరహాలో రెండు పాటల ట్యూన్స్ లిరిక్ స్టైల్ ఉన్నాయని అంటున్నారు.అయితే సాంగ్ ఎలా ఉన్న మెలోడియస్ గా ప్రతి ఒక్కరికి కనెక్ట్ అయ్యిందని ఎన్టీఆర్ అభిమానులు రియాక్ట్ అవుతున్నారు. ఈ ట్రోలింగ్ అనేది ప్రతి మ్యూజిక్ డైరెక్టర్ రెగ్యులర్ గా ఫేస్ చేసేదే.

# అలాంటి మహేష్ బాబు మళ్ళీ తిరిగొస్తే..!



సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శక ధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి సినిమా కోసం ఫ్యాన్స్ ఆతృతగా ఎదురు చూస్తున్నారు. ఈ గ్లోబ్ ట్రాటింగ్ మూవీ దర్శక హీరోల కెరీర్ లోనే కాదు, ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలోనే భారీ ప్రాజెక్ట్ గా మారబోతోంది. దీంతో గ్లోబల్ బాక్సాఫీస్ షేక్ అవ్వడం గ్యారంటీ అని మహేశ్ అభిమానులు భావిస్తున్నారు. ఎందుకంటే వాళ్లు ఇలాంటి సినిమా కోసమే చాలా కాలంగా వేచి చూస్తున్నారు.నిజానికి మహేశ్ బాబు గత ఆరేళ్ల నుంచి వరుస విజయాలు అందుకుంటున్నారు. 'భరత్ అనే నేను' 'మహర్షి' 'సరిలేరు నీకెవ్వరు' 'సర్కారు వారి పాట' 'గుంటూరు కారం' వంటి బ్యాక్ టూ బ్యాక్ ఆరు సినిమాలు బాక్సాఫీస్ వద్ద మంచి సక్సెస్ సాధించాయి. డబుల్ హ్యాట్రిక్ కొట్టినా సరే, సూపర్ స్టార్ ఫ్యాన్స్ మాత్రం నూటికి నూరుశాతం హ్యాపీగా ఉండలేకపోతున్నారు. దీనికి కారణం వారంతా ఒకప్పటి తమ అభిమాన హీరోని మిస్ అవుతున్నారు. అంతేకాదు ఇవన్నీ తమ హీరో రేంజ్ సినిమాలు కాదనేది వారి అభిప్రాయం.మహేశ్ గతంలో ఒక్కడు, అతడు, పోకిరి, దూకుడు, బిజినెస్ మ్యాన్ వంటి సినిమాలతో తనలోని మాస్ యాంగిల్ ను చూపించి బ్లాక్ బస్టర్ హిట్లు కొట్టారు. అయితే 1-నేనొక్కడినే, స్పైడర్ వంటి ప్రయోగాత్మక చిత్రాలు ఫ్లాప్ అయిన తర్వాత పూర్తిగా రూట్ మార్చారు. మెసేజ్ ఓరియెంటెడ్ స్క్రిప్ట్స్, సబ్టిల్ రోల్స్ ఎంచుకుంటూ వస్తున్నారు. ఈ సినిమాలన్నీ బాక్సాఫీస్ వద్ద బాగా పెర్ఫామ్ చేసినప్పటికీ, ఫ్యాన్స్ మాత్రం వింటేజ్ మహేశ్ బాబులోని మాస్ ను మాత్రమే కోరుకుంటున్నారు.మహేశ్ పవర్ ఫుల్ యాక్షన్ టచ్ తో కూడిన మాస్ సబ్జెక్ట్స్, హై ఆక్టేన్ యాక్షన్ మూవీస్ చెయ్యాలనేది అభిమానుల అభిలాష. త్రివిక్రమ్ తో చేసిన 'గుంటూరు కారం' సినిమా ఆ లోటుని భర్తీ చేస్తుందని భావించారు. కానీ అది కూడా ఏకగ్రీవంగా అందరినీ మెప్పించలేకపోయింది. అందుకే పక్కా మాస్ కమర్షియల్ బొమ్మ పడితే ఆయన స్టామినా ఎంతో బాక్సాఫీస్ కు చూపిస్తారని భావిస్తున్నారు. అందుకే ఇప్పుడు కచ్చితంగా రాజమౌళి సినిమాతో తమ ఆశలన్నీ నెరవేరుతాయని ధీమాగా ఉన్నారు.మహేశ్ బాబు కల్ట్ ఫ్యాన్ ఫాలోయింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. యావరేజ్ కంటెంట్ తో వచ్చినా, బాక్సాఫీసు రికార్డులు పెడుతున్నారంటే అర్థం చేసుకోవచ్చు. ఆగస్టు 9న ఆయన బర్త్ డే స్పెషల్ గా 'మురారి' మూవీని రీ-రిలీజ్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఇదొక క్లాస్ మూవీ. అయినప్పటికీ ప్రీ సేల్స్ లో సరికొత్త రికార్డులు క్రియేట్ చేస్తోంది. బుకింగ్స్ ఓపెన్ చేస్తే టికెట్స్ అన్నీ హాట్ కేకుల్లా అమ్ముడవుతున్నాయి. నాన్ కమర్షియల్ సినిమా రీరిలీజ్ కే ఇలాంటి రెస్పాన్స్ వస్తోందంటే.. వింటేజ్ మాస్ మహేష్ తిరిగొచ్చి, ఫ్యాన్స్ ఆశించే సినిమా తీస్తే ఎలా ఉంటుందో ఊహించడమే కష్టం. మరి ఇకపై సూపర్ స్టార్ ఇకపై అన్నీ అభిమానులు కోరుకునే చిత్రాల్లోనే నటిస్తారేమో చూడాలి.

# ఆ హీరోయిన్ మీద ఐకాన్ స్టార్ కన్ను..?



వరుసగా పాన్ ఇండియా సినిమాలు చేస్తున్న తెలుగు స్టార్స్ ఆ సినిమాల్లో కథానాయికల విషయంలో కూడా కాంప్రమైజ్ అవ్వట్లేదు. నేషనల్ వైడ్ రిలీజ్ చేస్తున్న సినిమాలకు అదే రేంజ్ క్రేజ్ ఉన్న హీరోయిన్స్ కావాలని అంటున్నారు. అందుకే ఈమధ్య ప్రతి సినిమాలో హీరోయిన్స్ విషయంలో కూడా చాలా పర్టిక్యులర్ గా ఉంటున్నారు. ఐతే తెలుగు తెర మీద తమ టాలెంట్ చూపించాలని చాలామంది భామలు వెయిటింగ్ లో ఉన్నారు. ఆల్రెడీ ఇక్కడ ఒకటి రెండు సినిమాలు చేసిన వారు కూడా తెలుగు సినిమా ఆఫర్ వస్తే బాగుండని చూస్తున్నారు.ప్రస్తుతం టాలీవుడ్ లో కొత్తగా ఎంట్రీ ఇస్తుంది బోనీ కపూర్ కూతురు జాన్వి కపూర్. ఎన్ టీ ఆర్ తో కలిసి అమ్మడు దేవర సినిమాలో నటిస్తుంది. ఈ సినిమాతో జాన్వి సౌత్ ఇండస్ట్రీకి గ్రాండ్ ఎంట్రీ ఇస్తుంది. కొరటాల శివ డైరెక్షన్ లో తెరకెక్కుతున్న దేవర సినిమా మీద ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. ఐతే దేవర రిలీజ్ కాకుండానే జాన్వి కపూర్ చరణ్ బుచ్చి బాబు కాంబో సినిమాకు సైన్ చేసింది.ఆ సినిమా కూడా భారీ అంచనాలతో వస్తుంది. ఐతే జాన్వి థర్డ్ సినిమా విషయంపై క్లారిటీ రాలేదు. ఐతే జాన్వి కపూర్ మీద ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కన్ను పడిందని టాక్. పుష్ప 2 తర్వాత అల్లు అర్జున్ చేసే సినిమాలో ఆమెను హీరోయిన్ గా తీసుకోవాలని చూస్తున్నారట. ఎన్ టీ ఆర్, చరణ్ తర్వాత అల్లు అర్జున్ జాన్వి కపూర్ తో జత కట్టాలని ఆసక్తి చూపిస్తున్నాడట.జాన్వి కూడా పుష్ప రాజ్ ఛాన్స్ వస్తే కాదనే అవకాశం లేదు.జాన్వి కపూర్ కూడా బాలీవుడ్ లో కాస్త బ్యాడ్ టైం నడుస్తున్న కారణంగా తన పూర్తి ఫోకస్ మొత్తం తెలుగు సినిమాల మీద పెట్టాలని చూస్తుంది. ఈ క్రమంలో స్టార్ సినిమా వస్తే మాత్రం నో అనకుండా ఓకే చేస్తుంది. పుష్ప 2 తర్వాత త్రివిక్రం డైరెక్షన్ లో అల్లు అర్జున్ సినిమా ఉండబోతుందని తెలుస్తుంది. ఈ సినిమా భారీ బడ్జెట్ తో ప్లాన్ చేస్తున్నారు. పుష్ప 2 డిసెంబర్ 6న రిలీజ్ చేయగా త్రివిక్రం సినిమా నెక్స్ట్ ఇయర్ ఫస్ట్ మంత్ లోనే మొదలు పెడతారని టాక్. అల్లు అర్జున్ జాన్వి జంటగా నటిస్తే చూడాలని ఫ్యాన్స్ కోరుతున్నారు.

# వైష్ణవి చైతన్య.. బేబీ తెచ్చిన ఆనందంతో మరింత అందం..




తెలుగు సినీ పరిశ్రమలో హీరోయిన్ల సంఖ్య లెక్కపెట్టలేనంత ఉంది. గ్లామర్ ప్రపంచంలో పోటీగా ఉండడం అంటే అంత మామూలు విషయం కాదు. టాలెంట్ తో పాటు అందం లక్కు కూడా సమపాళ్లలో ఉండాలి అంటారు. ఇక షార్ట్ ఫిలిమ్స్ ద్వారా మన తెలుగు అమ్మాయిలు ఇండస్ట్రీలో నిలదొక్కుకునే ప్రయత్నం చేస్తున్నారు. అలా వచ్చిన వైష్ణవి చైతన్య లాంటి నూతన నటీమణి తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుంది.వైష్ణవి చైతన్య తన సినీ కెరీర్‌ను షార్ట్ ఫిలిమ్స్ ద్వారా మొదలుపెట్టి, ఆ తర్వాత కొన్ని సినిమాల్లో చిన్న పాత్రలు పోషించింది. కానీ, ఆమెకు నిజమైన బ్రేక్ 2023లో విడుదలైన "బేబీ" సినిమాతోనే వచ్చింది. సాయి రాజేష్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా బాక్స్ ఆఫీస్ వద్ద అంచనాలను మించి ఘన విజయం సాధించింది. ఈ సినిమా దాదాపు 100 కోట్ల రూపాయల వసూళ్లను సాధించడంతో పాటు, వైష్ణవికి తెలుగులో ఒక మంచి పేరును తెచ్చిపెట్టింది."బేబీ" సినిమా కేవలం కమర్షియల్‌గా మాత్రమే కాకుండా, అవార్డుల రూపంలో కూడా విజయాన్ని సాధించింది. రీసెంట్‌గా ఈ సినిమాకు సంబంధించిన ఐదు ఫిల్మ్ ఫేర్ అవార్డులు రావడం విశేషం. అందులో ముఖ్యంగా వైష్ణవి చైతన్యకు "ఉత్తమ నటిగా" అవార్డు దక్కడం విశేషం. మొదటి సినిమాతోనే ఫిల్మ్ ఫేర్ అవార్డు అందుకోవడం అనేది అరుదుగా జరుగుతుంది.ఇంతకుముందు షార్ట్ ఫిలిమ్స్‌లో చిన్న పాత్రలతో కెరీర్ ప్రారంభించిన వైష్ణవి, ఇప్పుడు ఈ స్థాయికి చేరుకోవడం నిజంగా ఒక గొప్ప ప్రస్థానం. ఇక "బేబీ" సినిమా తర్వాత వైష్ణవి కెరీర్‌లో వరుస అవకాశాలు వచ్చాయి. రీసెంట్‌గా దిల్ రాజు ప్రొడక్షన్స్‌లో "లవ్ మీ" అనే సినిమాలో హీరోయిన్‌గా నటించింది. ఆ సినిమాలో కూడా ఆమె హీరోతో సమానంగా ఉండే పాత్రను పోషించింది. ఆ క్యారెక్టర్ ద్వారా కూడా నటిగా విమర్శకుల ప్రశంసలు అందుకుంది.ఇక ఆమెకున్న క్రేజ్ మరింత పెరగడంతో, ప్రస్తుతం సిద్ధు జొన్నలగడ్డ హీరోగా నటిస్తున్న సినిమాలోనూ వైష్ణవి ప్రధాన పాత్రలో నటించే అవకాశం అందుకుంది. వైష్ణవి చైతన్య మొదటి సినిమా నుంచే నటనలో అద్భుత ప్రతిభను ప్రదర్శించింది. ఇక ఆమెకు వచ్చే అవకాశాలు, ఈ పరిశ్రమలో ఆమె స్థానం మరింత బలోపేతం చేసే అవకాశముంది. మరి అమ్మడి కథల సెలెక్షన్ ఎలా ఉంటుందో చూడాలి.

# శనివారానికి ఈ రన్‌టైమ్ సరిపోదా నానీ?



నేచురల్ స్టార్ నాని హీరోగా వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో తెరకెక్కుతున్న లేటెస్ట్ మూవీ "సరిపోదా శనివారం". 'అంటే సుందరానికీ' తర్వాత వీరిదరో కాంబోలో రాబోతున్న సినిమా ఇది. ఈసారి క్లాస్ సబ్జెక్ట్ తో కాకుండా, వైవిధ్యమైన మాస్ యాక్షన్ కథాంశంతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. ఈ నెలాఖరున థియేటర్లలో రిలీజ్ కాబోతున్న ఈ పాన్ ఇండియా మూవీ కోసం ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అయితే ఈ సినిమా రన్‌టైమ్ కు సంబంధించిన వివరాలు సోషల్ మీడియా ద్వారా బయటకు వచ్చాయి.ఇప్పటికే "సరిపోదా శనివారం" సినిమా రన్‌టైమ్ లాక్ అయినట్లుగా టాక్ వినిపిస్తోంది. మూవీ లెన్త్ 155 నిమిషాలు వచ్చినట్లుగా ప్రచారం జరుగుతోంది. అంటే నాని చిత్రం 2 గంటల 35 నిమిషాల నిడివితో థియేటర్లలోకి రాబోతోందన్న మాట. ఒక యాక్షన్ థ్రిల్లర్ డ్రామాకు ఇది డీసెంట్ రన్ టైమ్ అని సినీ అభిమానులు భావిస్తున్నారు. ఎంగేజింగ్ స్క్రీన్ ప్లేతో జనాలను చివరి వరకూ సీట్ లో కూర్చో పెట్టడానికి, మేకర్స్ క్రిస్పీ రన్ టైంను ఎంచుకోవడం సరైన నిర్ణయమని కామెంట్స్ చేస్తున్నారు.నిజానికి ఈ మధ్య కాలంలో ఏదైనా క్రేజీ మూవీ థియేటర్లలోకి వస్తుందంటే చాలు, అది 'పెద్ద సినిమా' అని ఆడియన్స్ ఫిక్స్ అయిపోయే పరిస్థితి వచ్చింది. ఎందుకంటే స్టార్ హీరోలు నటించే చిత్రాలన్నీ దాదాపుగా 3 గంటలకు పైగా రన్ టైంతో ఉంటున్నాయి. 'యానిమల్' మూవీ ఏకంగా 3 గంటల 20 నిమిషాల నిడివితో వస్తే.. 'సలార్' 'కల్కి 2898 ఏడీ' లాంటి చిత్రాలు మూడు గంటల రన్‌టైమ్ తో ప్రదర్శించబడ్డాయి.రీసెంట్ గా వచ్చిన 'భారతీయుడు 2' మూవీ 3 గంటలకు పైగా నిడివితో రిలీజ్ అయింది. అయితే రన్‌టైమ్ పై ట్రోల్స్ రావడంతో, చివరకు 12 నిమిషాలు ట్రిమ్ చేసారు. అంతెందుకు 'అంటే సుందరానికీ' సినిమా రన్ టైం దగ్గర దగ్గరగా మూడు గంటలు వచ్చింది. దీనికి నిడివి మైనస్ గా మారిందనే విమర్శలు కూడా అప్పట్లో వచ్చాయి. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొనే నాని 'సరిపోదా శనివారం' సినిమా కంటెంట్ కు తగ్గట్టుగా సరిగ్గా రెండున్నర గంటల రన్‌టైమ్ ను లాక్ చేస్తున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.'సరిపోదా శనివారం' చిత్రం 2024 ఆగస్టు 29న తెలుగు తమిళ మలయాళ కన్నడ హిందీ భాషల్లో గ్రాండ్ గా విడుదల కానుంది. ఇప్పటికే ఓవర్సీస్‌లో టిక్కెట్ బుకింగ్స్ ఓపెన్ చేసారు. అయితే రిలీజ్ కు ఇంకా మూడు వారాలే సమయం ఉన్నా, ఇంకా ప్రమోషన్స్ స్పీడ్ పెంచక పోవడంపై నాని అభిమానులు నిరాశ చెందుతున్నారు. మేకర్స్ ను ట్యాగ్ చేస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. సాంగ్స్, ట్రైలర్, ఇంటర్వ్యూలు.. ఇలా వరుసగా ప్రమోషనల్ కంటెంట్ వదలాలని రిక్వెస్టులు పెడుతున్నారు.డీవీవీ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ లో రూపొందుతున్న 'సరిపోదా శనివారం' చిత్రంలో నాని సరసన ప్రియాంక మోహన్ హీరోయిన్ గా నటిస్తోంది. ఎస్.జె సూర్య విలన్ గా నటిస్తుండగా.. అదితి బాలన్, అభిరామి, సాయి కుమార్, శుభలేఖ సుధాకర్, హర్ష వర్ధన్, అజయ్ ఘోష్, మురళీ శర్మ, అజయ్, సుప్రీత్ తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్నారు. డివివి దానయ్య భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్న ఈ సినిమాకి జేక్స్ బిజోయ్ సంగీతం సమకూరుస్తున్నారు.

# గాయంతో క్వార్టర్స్‌లో ఓటమి.. కన్నీటి పర్యంతమైన భారత మహిళా రెజ్లర్


పారిస్ ఒలింపిక్స్‌లో భారత మహిళా రెజ్లర్ నిశా దహియా ఫ్రిస్టైల్ 68 కేజీల క్వార్టర్ ఫైనల్స్‌లో ఓడింది. 8-10 తేడాతో సోల్ గమ్ (ఉత్తర కొరియా) చేతిలో ఓటమి చవిచూసింది.బౌట్ ఆరంభం నుంచి దూకుడు ప్రదర్శించిన నిశా తొలి రౌండ్‌లో ఆధిక్యంలో నిలిచింది. రెండో రౌండ్‌లో ఆరంభంలోనూ నాలుగు పాయింట్లు సాధించి 8-2తో నిలిచి సునాయసంగా విజయం సాధించేలా కనిపించింది. కానీ, తర్వాత నిశా తీవ్రంగా గాయపడింది. వైద్య బృందం వచ్చి చికిత్స అందించినా ప్రయోజనం లేకపోయింది.నొప్పితో విలవిల్లాడి కన్నీటి పర్యంతమైన నిశా బౌట్‌ను కొనసాగించింది. కానీ, నిశా కనీస పోటీ కూడా ఇవ్వలేని స్థితిలో ఉండటంతో ప్రత్యర్థి చకాచకా పాయింట్లు సాధించి విజేతగా నిలిచింది. అంతకుముందు ప్రిక్వార్టర్స్‌లో నిశా 6-4తో టెటియానా సోవా రిజ్కో (ఉక్రెయిన్)పై విజయం సాధించింది. తొలుత 1-4తో వెనుకబడిన నిశా.. తర్వాత గొప్పగా పుంజుకుని అద్భుతమైన విజయాన్ని అందుకుంది.

# గంభీర్ విదేశీ కోచ్ కాదు కదా.. కోహ్లీ, రోహిత్ అవసరం లేదు: భారత మాజీ క్రికెటర్



ప్రస్తుతం భారత జట్టు శ్రీలంక పర్యటనలో ఉంది. ఈ టూర్ టీమ్ఇడియాకు ప్రత్యేకమని చెప్పాలి. గౌతమ్ గంభీర్ ఈ పర్యటనతోనే కోచ్‌గా తన ప్రయాణాన్ని మొదలుపెట్టాడు.జట్టు ఎంపికలో కొంతమంది యువ ఆటగాళ్లకు అవకాశం ఇచ్చి గంభీర్ తన మార్క్ చూపించాడు. అయితే, వన్డేలకు మాత్రం స్టార్ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలను అందుబాటులో ఉండాలని కోరాడు. గంభీర్ విజ్ఞప్తి మేరకు వారిద్దరూ వన్డే సిరీస్ ఆడుతున్నారు. అయితే, లంకతో వన్డే సిరీస్‌లో రోహిత్, కోహ్లీ ఆడాల్సిన అవసరం లేదని భారత మాజీ ఫాస్ట్‌బౌలర్ ఆశిశ్ నెహ్రా అభిప్రాయపడ్డాడు. యువ ఆటగాళ్లకు అవకాశం ఇవ్వడానికి ఇదే మంచి అవకాశమని పేర్కొన్నాడు. శ్రీలంకతో రెండో వన్డేలో భారత్ ఓటమిపాలైన అనంతరం నెహ్రా మాట్లాడాడు."కోహ్లీ, రోహిత్ శర్మ లేకుండా ఇతర ఆటగాళ్లకు అవకాశాలు ఇవ్వడానికి శ్రీలంకతో వన్డే సిరీస్ రూపంలో మంచి ఛాన్స్ దొరికింది. గంభీర్ కొత్త కోచ్ అని నాకు తెలుసు. అతను అనుభవజ్ఞులైన ఆటగాళ్లతో కొంత సమయం గడపాలని కోరుకున్నాడు. కానీ, కోహ్లీ, రోహిత్ శర్మ గురించి గంభీర్‌కు తెలియంది ఏముంది? అతడేమీ విదేశీ కోచ్ కాదు కదా. కొత్త ఆటగాళ్లను ప్రయత్నించడానికి అతడికిది మంచి అవకాశం. స్వదేశంలో సిరీస్‌లు ప్రారంభమైనప్పుడు రోహిత్, కోహ్లీ ఆడొచ్చు. గంభీర్ అనుసరిస్తున్న ప్రస్తుత విధానం తప్పని అనడం లేదు. సిరీస్‌లో ఇది కూడా ఒక వ్యూహం అయి ఉండొచ్చు" అని ఆశిశ్ నెహ్రా పేర్కొన్నాడు.శ్రీలంకతో మొదటి వన్డే టై కాగా.. రెండో వన్డేలో భారత్ ఓటమిపాలైంది. బుధవారం (ఆగస్టు 7న) మూడో వన్డే జరగనుంది. మూడు వన్డేల సిరీస్‌ను 1-1తో సమం చేయాలంటే టీమ్ఇండియా మూడో వన్డేలో తప్పక గెలవాలి

# నడవలేని స్థితిలో వినోద్ కాంబ్లీ.. ఆదుకోవాలని సచిన్‌కు అభిమానుల విజ్ఞప్తి



భారత మాజీ క్రికెటర్ వినోద్ కాంబ్లీకి సంబంధించిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరలవుతోంది. ఈ వీడియోలో 52 ఏళ్ల కాంబ్లీ నడవలేని స్థితిలో కనిపించాడు.ఏదో పని మీద బయటికొచ్చిన అతడు ఓ షాప్ ముందు ఉన్న బైక్‌ని పట్టుకుని నిల్చున్నాడు. ఆ షాప్‌లోకి వెళ్లడానికి కాంబ్లీ ప్రయత్నించాడు. కానీ, అతడు సరిగ్గా నడవలేక ఇబ్బందిపడ్డాడు. దీనిని గమనించిన స్థానికులు అతడి చేతులు పట్టుకుని నెమ్మదిగా షాప్‌లో కూర్చోబెట్టారు. అయితే, ఈ వీడియో ఇప్పటిదా? పాతదా అనే దానిపై స్పష్టత లేదు.వినోద్ కాంబ్లీ కొన్నేళ్లుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు. ఆర్థికంగానూ పరిస్థితి అంతంతమాత్రంగానే ఉంది. బీసీసీఐ ఇచ్చే పింఛనుతోనే జీవితాన్ని నెట్టుకొస్తున్నట్లు కాంబ్లీ గతంలో పేర్కొన్నాడు. వినోద్ కాంబ్లీ ఆరోగ్య పరిస్థితి క్షీణించడంతో అతడి అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భారత మాజీ క్రికెటర్ సచిన్ తెందూల్కర్. తన మిత్రుడు అయిన కాంబ్లీకి సహాయం చేయాలని కోరుతున్నారు. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు.సచిన్, కాంబ్లీ మంచి స్నేహితులు. 1988లో పాఠశాల స్థాయి క్రికెట్‌లో సచిన్-కాంబ్లీ జోడీ సృష్టించిన ప్రభంజనం ఇప్పటికీ యువ క్రికెటర్లకు స్ఫూర్తిదాయకంగా ఉంటుంది. హారిస్ షీల్డ్ సెమీఫైనల్ మ్యాచ్‌లో వీరిద్దరూ కలిసి 664 పరుగుల భాగస్వామ్యం నిర్మించారు. అందులో కాంబ్లి 349లి, సచిన్ 326లి పరుగులు చేశారు. 1990ల్లో అంతర్జాతీయ క్రికెట్‌లోనూ కాంబ్లీ ఆరంభంలో ఓ వెలుగు వెలిగాడు. అయితే ఫామ్ కోల్పోయి, వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోలేక కెరీర్‌ను ముగించాల్సి వచ్చింది. మరోవైపు సచిన్ పలు రికార్డులను సృష్టించి మరీ ఉన్నత శిఖరాలకు చేరుకుని రిటైర్‌మెంట్ ప్రకటించిన సంగతి తెలిసిందే.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA - 522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH, EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , emil srikanth9550389070@gmail.com